TIMES OF VARTHA (12-02-24)_times of varha main (13-2).qxd 2/12/2024 5:58 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

SCAN ME

తెలంగాణ | సోమవారం, 12 - ఫిబ్రవరి - 2024 | సంపుటి : 16 | సంచిక : 218 | పేజీలు 07 | వెల : 6/-




## రైతన్న జంగ్ సైరన్

### ప్రభుత్వాలు అప్రమత్తం

### 13న రైతు సంఘాల 'ఢిల్లీ చలో మార్చ్'

**న్యూఢిల్లీ :** కేంద్ర ప్రభుత్వం తమ డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ రైతులు చేపట్టిన నిరసనలు ఉద్ధృతంగా మారుతున్నాయి. 200 రైతు సంఘాలు ఫిబ్రవరి 13న 'ఢిల్లీ చలో' మార్చ్ నిర్వహించనున్నట్లు ప్రకటించాయి. పంటలకు కనీస మద్దతు ధర కల్పించేలా చట్టం రూపకల్పన, 2020 సంవత్సరం ఆందోళనల్లో రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేత, తదితర డిమాండ్లతో ఛలో పార్లమెంట్ కు రైతు సంఘాలు పిలుపు నిచ్చాయి. ఈ డిమాండ్లు నెరవేర్చేలా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి సంయుక్త కిసాన్ మోర్చా, కిసాన్ మజ్దూర్ మోర్చా వంటివి కూడా ఈ ఆందోళనలో పాల్గొననున్నాయి. దీంతో అప్రమత్తమైన హర్యానా, ఢిల్లీ పోలీస్‌లు అత్యవసరమైతేనే తప్ప రహదారుల పైకి ప్రజలు రాకూడదని హెచ్చరికలు జారీ చేశారు. అంబాల, సోనిపట్, పంచకుల్‌లో సెక్షన్ 144ను విధించారు. అలాగే అంబాలా, కురుక్షేత్ర, కైథ ల్, జింధ్, హిస్సార్, ఫతేహబాద్, సిర్సా జిల్లాల పరిధిలో ఇంటర్నెట్ సేవలు నిలిపివేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. హర్యానాలోని ఏడు జిల్లాల పరిధిలో ఒకేసారి భారీగా ఎస్ఎంఎస్‌లు పంపడంపై ఈనెల 11 ఉదయం 6 గంటల నుంచి 13 రాత్రి 12 గంటల వరకు ఆంక్షలు విధిస్తున్నట్లు తెలిపింది. ప్రజలు తమ ప్రయాణాలను ముందుగా ప్లాన్ చేసుకోవాలని కోరారు. 50 కంపెనీల కేంద్ర సాయుధ బలగాలను సిద్ధంగా ఉంచా రు. ఢిల్లీ సరిహద్దుల వద్ద భారీగా భద్రతా దళాలను మోహరించారు.

# ప్రతిపక్షంపై దూకుడే

## సీఎం రేవంత్‌రెడ్డి

- కృష్ణా ప్రాజెక్టులు,జలాలపై ఎమ్మెల్యేలకు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్
- సాగునీటి ప్రాజెక్టులపై నేడు అసెంబ్లీలో శ్వేతపత్రం విడుదల చేసే అవకాశం
- నేడు రాష్ట్రవ్యాప్తంగా కేసీఆర్ దిష్టిబొమ్మల దహనానికి కాంగ్రెస్ కిసాన్ సెల్ పిలుపు
- రేపు మేడిగడ్డ బ్యారేజీ సందర్శనకు ఎమ్మెల్యేలు..అసెంబ్లీకి సెలవు ఇచ్చి మరీ పర్యటన
- అదే రోజున నల్లగొండలో భారీ సభ నిర్వహణకు బీఆర్ఎస్ ఏర్పాట్లు..
- కేసీఆర్ హాజరుకానుండటంతోపెద్ద ఎత్తున జన సమీకరణకు ప్లాన్
- ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు సీఎం రేవంత్ దిశానిర్దేశం



**టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :**
అసెంబ్లీలో ప్రతిపక్షంపై దూకుడుగానే వ్యవహరించాలనీ, ఎట్టి పరిస్థితుల్లో అధికార పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సబ్జెక్ట్ విషయంలో తడబడ వద్దని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రంలో నిర్మించిన సాగునీటి ప్రాజెక్టులపై సోమవారం శాసనసభలో శ్వేతపత్రం ప్రకటించనున్న విషయం తెలి సిందే. ఈ నేపథ్యంలో ఆదివారం సాయంత్రం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో మంత్రులు, కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలకు సాగునీటి ప్రాజెక్టులపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులు కూడా దీనిలో పాల్గొన్నారు. ప్రాజెక్టుల డిజైన్, దానిలోని లోపాలు, రీ డిజైనింగ్ పేరుతో మార్పులు, అంచనా వ్యయం, ఆ తర్వాత పెంచిన వ్యయం, ఆయా ప్రాజెక్టుల నిర్మాణం వల్ల సాగులోకి వచ్చిన భూమి ఎంత? ప్రాజెక్టుల డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్టు (డీపీఆర్)లో ఏమని పేర్కొన్నారు? దానికి భిన్నంగా నిర్మాణాలు ఎలా చేశారు? నిర్మాణాల్లోని నాణ్యత, ఏఏ ప్రాజెక్టుల్లో ఎంత అవినీతి జరిగింది అనే అంశాలపై వారికి అవగాహన కల్పించే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా అసెంబ్లీలో వ్యవహరించాల్సిన వ్యూహాన్ని కూడా వివరించారు. అలాగే కృష్ణానదిపై

మిగతా 7లో..

# యాదాద్రి పైకి ఆటోలు



- లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం అభివృద్ధి బడ్జెట్లో 50 శాతం దుర్వినియోగం
- వాటాలు పంచుకున్న కల్వకుంట్ల కవిత, జగదీశ్వర్ రెడ్డి, గొంగిడి సునీత
- స్వామి వారి సొమ్ము తిన్నవారు ఏ ఒక్కరు బ్రతికి బట్ట కట్టలేదు
- ఆర్ అండ్ బి ఈ ఎన్ సి గణపతి రెడ్డి అవినీతిపై జ్యుడీషియల్ విచారణకు డిమాండ్
- వైటిడిఏ నిధుల గోల్ మాల్ పై అసెంబ్లీలో ప్రస్తావించా
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లా
- వైటిడిఎ చేపట్టే పనులన్నీ పారదర్శకంగా చేపట్టకపోతే ఏ ఒక్కరికి వదిలేది లేదు.
- నా నెల జీతభత్యాలు ప్రజలకు అంకితం చేశా
- లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ అభివృద్ధి అవినీతి రహితంగా అభివృద్ధి పరచడమే జీవిత లక్ష్యం

**టైమ్స్ ఆఫ్ వార్త – యాదాద్రి**
తెలంగాణలోనే రెండవ తిరుపతిగా పేరు ప్రఖ్యాతులు గాంచిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ పునర్నిర్మాణం, అభివృద్ధి కోసం గత టిఆర్ఎస్ ప్రభుత్వం కేటాయించిన బడ్జెట్లో 50 శాతం నిధులు కేసీఆర్ కూతురు కల్వకుంట్ల కవిత, మంత్రి జగదీశ్వర్ రెడ్డి ఇంటికి చేరాయని అందులో ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కికూడా భాగమున్నదని కాంగ్రెస్ ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నిశితంగా విమర్శించారు. యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి కొండపైకి ఆటోల లో భక్తులు ప్రయాణించేందుకు అనుమతులు జారీ చేశారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కల్పించకుండా ఆటోలు నడిపే

మిగతా 7లో..

# ఎంపిడివోల బదిలీలు..

**టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :**
రాష్ట్రంలో ప్రభుత్వం భారీగా ఎంపీడీఓల బదిలీ చేసింది. రెండు రోజుల కితం డిప్యూటీ కలెక్టర్లు, తహసీల్దార్లను బదిలీ చేసిన సర్కార్ ఆదివారం ఎంపీడీఓలకు స్థానం కల్పించింది. రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ రాజ్ శాఖ పరిధిలో సేవలందిస్తున్న 395 మంది ఎంపీడీవోలను ప్రభుత్వం బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. సొంత జిల్లాల్లో పని చేస్తున్న వారితో పాటు మూడేళ్లకుపైగా ఒకేచోట పని చేస్తున్న ఉద్యోగులను ఇతర జిల్లాలకు బదిలీ చేయాలని గతేడాది డిసెంబర్‌లో ఎన్నికల కమిషన్ ఆదేశించింది. ఇసి మార్గదర్శకాల మేరకు మండల పరిషత్ డెవలప్‌మెంట్ అధికారులను బదిలీ చేసింది. ఆదిలాబాద్ జిల్లాలో 15 మందిని నిర్మల్, మంచిర్యాల, నిజామాబాద్ జిల్లాలకు, భద్రాద్రి కొత్తగూడెంలో 15 మంది ఖమ్మం, మహబూబాబాద్, జనగాం జిల్లాలకు బదిలీ చేసింది. హన్మకొండ 05 మంది, జగిత్యాల 15 మంది, జనగాం 06 మంది, జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుంచి 08 మంది, జోగులాంబ గద్వాల్ 06 మంది, కొమురంభీ ఆసిఫాబాద్ 08 మంది, కామారెడ్డి 13 మంది, కరీంనగర్ 12 మంది, ఖమ్మం 18 మంది, మహబూబాబాద్ 16 మంది, మహబూబ్‌నగర్ 12 మంది, మంచిర్యాల 15 మంది, మెదక్ 13 మంది, మేడ్చల్ మల్కాజిగిరి 03 మంది, ములుగు 06 మంది, నాగర్‌కర్నూల్ 12 మంది, నల్లగొండ 28 మంది, నారాయణపేట 08 మంది, నిర్మల్ 14 మంది, నిజామాబాద్ 20 మంది, పెద్దపల్లి 09 మంది, రాజన్న సిరిసిల్ల 09 మంది, రంగారెడ్డి 14 మంది,సంగారెడ్డి 20 మంది, సిద్దిపేట 18 మంది, సూర్యాపేట 13 మంది, వికారాబాద్ 11 మంది,వనపర్తి 09 మంది, వరంగల్ 10 మంది, యాద్రాద్రి భువనగిరి 14 మంది బదిలీ చేసింది

# బీఆర్ఎస్, కాంగ్రెస్‌ల దుష్ప్రచారం నమ్మొద్దు

### బీఆర్ఎస్ నాయకుల అవినీతిపై కాంగ్రెస్ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు

### పాదయాత్రలో బండి సంజయ్




**టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :**
రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ అత్యధిక స్థానాలను గెలుస్తుందని సర్వేలు చెబుతుండడంతో రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కలిసి తమ పార్టీపై దుష్ప్రచారం చేస్తున్నాయని కరీంనగర్ ఎంపీ, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కుమార్ అన్నారు. దీనిని ప్రజలు నమ్మొద్దని ఆయన కోరారు. రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలంలో ఆదివారం బండి పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా కట్టలింగంపేటలో విలేకరులతో మాట్లాడారు. బీజేపీని ఓడించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు కుట్రలు చేస్తున్నాయని, బీజేపీ, బీఆర్ఎస్ పొత్తు పెట్టుకుంటాయన్న ప్రచారం నమ్మొద్దని కోరారు. స్వయం ప్రకటిత మేధావి గత ఎన్నికల్లో ఎక్కడి నుంచో వచ్చి కరీంనగర్‌లో పోటీ చేశాడని, ఇప్పుడు సైతం ఇక్కడ ఎంపీగా గెలుస్తానని కలలు కంటున్నాడని విమర్శించారు. మేడిగడ్డ ప్రాజెక్టు నాణ్యత లోపించి కూలేందుకు సిద్ధమైందని చెబుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, అవినీతి, అక్రమాలకు పాల్పడిన బీఆర్ఎస్ పార్టీ నాయకులపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు. సీబీఐ విచారణకు ఎందుకు ఆదేశించడం లేదో రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ రెండు నెలల పాలనతో ప్రజలు విసిగిపోయారని, కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మోసపోయామని భావి స్తున్నారని తెలిపారు. ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు.

మిగతా 7లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
12-02-2024
2

## తలసేమియా చిన్నారుల ప్రాణాలను కాపాడుదాం



### మహమ్మద్ షబ్బీర్ అలీ 68 వ జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం.

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఈ నెల 15 వ తేదీ గురువారం రోజున తలసేమియా చిన్నారుల ప్రాణాలను కాపాడడం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ యొక్క 68 వ జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని కామారెడ్డి రక్తదాతల సమూహ ఫౌండర్ డాక్టర్ బాలు, అధ్యక్షులు డాక్టర్ వేదప్రకాష్ లు తెలియజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల ప్రాణాలను కాపాడడం కోసం గత సంవత్సరం కూడా షబ్బీర్ అలీ జన్మదిన సందర్భంగా 187 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగిందని, అదేవిధంగా ఈ సంవత్సరం కూడా మెగా రక్తదాన శిబిరాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉదయం 9 గంటల నుండి నిర్వహించడం జరుగుతుందని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, రక్తదాతలు, రక్తదానం చేయడానికి ముందుకు రావాలని, రక్తదానం చేసిన రక్తదాతలను రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ తో ప్రశంస పత్రాన్ని, అభినందన జ్ఞాపికను అందజేస్తామని తెలిపారు. రక్తదానం చేయాలనుకున్నవారు వారి యొక్క వివరాలను 9492874006, 9553181399, 9866201500 తెలియజేయలన్నారు. ఈ సమావేశంలో కామారెడ్డి రక్తదాతల సమూహ ప్రధాన కార్యదర్శి గంప ప్రసాద్, ఉపాధ్యక్షులు జమీల్, డాక్టర్ పుట్ల అనిల్ కుమార్, కిరణ్ సలహాదారులు ఎర్రం చంద్రశేఖర్, రమణ, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట

**- బడ్జెట్ ను సమర్పించిన ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క**

టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి



మహమ్మద్ షబ్బీర్ అలీ తెలంగాణ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ సెక్రెటరియట్ లోని విలేకరుల సమావేశంలో ప్రజాసంక్షేమానికి అనుకూల బడ్జెట్‌ను సమర్పించినందుకు ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కను ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ప్రశంసించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ (ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ) సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్ శనివారం అసెంబ్లీలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను సమగ్ర సంక్షేమంగా అభివర్ణించారు. రూ. 2,75,891 కోట్ల బడ్జెట్‌లో, రూ. 98,645 కోట్లు సంక్షేమ కార్యక్రమాలకు కేటాయించబడ్డాయి. మొత్తం బడ్జెట్‌లో అపూర్వమైన 35.81% ప్రాతినిధ్యం వహిస్తుంది. ప్రత్యేకంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సంక్షేమం కోసం కేటాయించబడింది. మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, యువ వికాసం, చేయూతతో కూడిన అభయ హస్తం (ఆరు హామీలు) అమలు కోసం 53,196 కోట్ల రూపాయలను ప్రతిపాదించినట్లు ఆయన వివరించారు. ఈ హామీల లబ్ధిదారులలో అత్యధికంగా 90-95% మంది షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, మైనారిటీలకు చెందినవారన్నారు. రాష్ట్ర మొత్తం జనాభాలో దాదాపు 85% మంది ప్రభావవంతంగా లబ్ధి పొందుతున్నారని షబ్బీర్ అలీ తెలియచేశారు. కొనసాగుతున్న సంక్షేమ పథకాలను నిరంతరం అమలు చేసేందుకు, కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ సంక్షేమానికి ప్రత్యేక కేటాయింపులు చేసిందన్నారు. రూ. 21,874 కోట్లుబీ ఎస్టీ సంక్షేమం - రూ. 13,313 కోట్లుబీ మైనారిటీల సంక్షేమం- రూ. 2,262 కోట్లు, బీసీ సంక్షేమం- రూ. 8,000 కోట్ల పథకాలను సమగ్రంగా పరిశీలించి అవసరమైన మేరకు అదనపు నిధులు కేటాయించేందుకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు సంకల్పించడం పట్ల షబ్బీర్ అలీ హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచార సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తిరుగులేని నిబద్ధతను బడ్జెట్ ప్రసంగం పునరుద్ఘాటిస్తున్నదని ఆయన ఉద్ఘాటించారు. రైతు వరంగల్ డిక్లరేషన్, హైదరాబాద్‌లో యూత్ డిక్లరేషన్, చేవెళ్లలో ప్రకటించిన ఎస్సీ-ఎస్టీ డిక్లరేషన్, కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్, హైదరాబాద్‌లో మైనారిటీ డిక్లరేషన్ వంటివి అందులో ఉన్నాయన్నారు. మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టుకు రూ. 1,000 కోట్లు కేటాయించడాన్ని స్వాగతించిన షబ్బీర్ అలీ, హైదరాబాద్‌లోని పాతబస్తీలో అభివృద్ధిని వేగవంతం చేయడంతో పాటు, ఉపాధిని పెంపొందించేందుకు దాని సామర్థ్యాన్ని ఎత్తిచూపారు. పాతబస్తీలో మెట్రో రైలు ప్రాజెక్టుకు ఖర్చుతో సహా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ విభాగానికి రూ. 11,692 కోట్లు కేటాయించామని చెప్పారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి రూ. 774 కోట్లు కేటాయించడం వల్ల మలక్‌పేటలో ప్రతిపాదిత ఐటీ టవర్‌ల నిర్మాణం వేగవంతం అవుతుందన్నారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత సాధారణ బడ్జెట్‌లో గణనీయమైన మార్పులను ఊహించవచ్చని, అయితే భవిష్యత్తులో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను ఎలా అమలు చేయనుందనే దానిపై ఓట్ ఆన్ అకౌంట్ విస్తృత ప్రివ్యూను అందిస్తుందని షబ్బీర్ అలీ సూచించారు.


## ఘనంగా బొంబోతుల లింగాగౌడ్ జన్మదిన వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

కామారెడ్డి జిల్లా గౌడ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బొంబోతుల లింగాగౌడ్ జన్మదిన వేడుకలను కామారెడ్డి పట్టణంలోని విజయదుర్గ రెస్టారెంట్ లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించి కేకు కోసి ఆనంద ఉత్సవాల మధ్య జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలలో గాంధారి, సదాశివనగర్, ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు జై గౌడ ఉద్యమం నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాంగోళ్ళ మురళి గౌడ్, బండారి సాయిరాం గౌడ్, ,అంకన్న గారి శ్రీనివాస్ గౌడ్, ఇందూరి సిద్దా గౌడ్, తూప్రాన్ ప్రకాష్ గౌడ్, గండిపేట్ పరమేష్ ,బొంబోతుల నరేష్ గౌడ్, జిల్లాల రవి ,సంగం కుమ్మరి రాములు, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## తిప్పాపూర్ గ్రామ రెడ్డి సంఘం అధ్యక్షునిగా లింగారెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త-భిక్కనూర్

మండలంలోని తిప్పాపూర్ గ్రామ రెడ్డి సంఘం అధ్యక్షుడిగా కుంట లింగారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో ఉన్న రెడ్డి కులస్తుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తనపై నమ్మకంతో అధ్యక్షునిగా ఎన్నుకున్న అందరికీ రుణపడి ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో రెడ్డి సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## సిఐని కలిసిన బిబిపేట ఎస్సై

టైమ్స్ ఆఫ్ వార్త-భిక్కనూర్



భిక్కనూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సంపత్ ను బిబిపేట్ ఎస్సై ప్రభాకర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తన కార్యాలయంలో ఆయనకు పుష్ప గుచ్చాలు అందజేసి అభినందించారు. అనంతరం సీఐ సంపత్ మాట్లాడుతూ.. సర్కిల్ పరిధిలో ప్రతి ఒక్కరు శాంతి భద్రత పరిరక్షణకు పనిచేయాలని సూచించారు. దొంగతనాల నివారణ అసాంఘిక కార్యక్రమాలను పూర్తిగా నివారించాలని ఆదేశించారు.

## మెదక్ ఎమ్మెల్యే సహకారంతో పుస్తె మట్టెలు అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త నిజాంపేట్ మెదక్

మెదక్ జిల్లా నిజాంపేట మండల పరిధిలోని వెంకటాపూర్ కే గ్రామంలో సూరంపల్లి సత్యం పద్మల కుమార్తె వివాహానికి ఆదివారం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సహకారంతో కాంగ్రెస్ నాయకులు చేతుల మీదుగా వధువు కుటుంబానికి ఆదివారం పుస్తె మట్టెలు అందజేశారు. నిరుపేద కుటుంబానికి అదేవిధంగా మధుసూదన్ రెడ్డి,సత్యనారాయణ రెడ్డి కింటలు బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల,గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిక



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

బిక్కనూరు మండలంలోని తిప్పాపూర్ గ్రామ వెంకటేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ తాటిపల్లి సిద్ధ రాములు ఆదివారంకాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. బి ఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమ్ రెడ్డి, జిల్లా కిసాన్ విభాగం కార్యదర్శి లింగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైగా పదవి బాధ్యతలు స్వీకరించిన విజయ్ కొండ




టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

జిల్లాలోని రామారెడ్డి పోలీసు స్టేషన్ లో నూతన ఎస్సైగా పద విజయ్ కొండ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్సై విజయ్ కొండ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. ప్రజలు, ప్రజా ప్రతినిధులు, పోలీసులకు సహకరించాలని కోరారు. అలాగే ప్రభుత్వం సైబర్ నేరాల పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా యువత ఆన్లైన్ మోసాలపై అవగాహన కల్పించుకోవాలని తెలిపారు. రుణాలు, ఉద్యోగాలు, షాపింగ్ ల పేరుతో సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారని చెప్పారు. ఇలాంటి వాటిపై అవగాహన లేకుండా స్పందించి నష్టపోతున్నారని, ఒకవేళ సైబర్ మోసానికి గురై డబ్బులు నష్టపోతే వెంటనే 1930 నెంబర్ కి కాల్ చేయాలని సూచించారు. ప్రజలు ఆపద అత్యవసర సమయంలో 100 కు కాల్ చేసి సహాయం పొందాలని ఆయన పేర్కొన్నారు. రోడ్డు భద్రత చర్యలలో భాగంగా వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, మద్యం సేవించి, త్రిబుల్ రైడింగ్ లాంటివి చేయరాదని పేర్కొన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ అందరూ భాగస్వామ్యులు కావాలని ఆయన సూచించారు. ప్రజలు సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తామని, మైనర్లకు వాహనం ఇవ్వకూడదని, రామారెడ్డి ఎస్సై విజయ్ కొండ అన్నారు.

## బిజెపి మెదక్ ఎంపీ సీటు కష్ట మేమీ కాదు

**- దుబ్బాక మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు**


టైమ్స్ ఆఫ్ వార్త పాపన్నపేట మెదక్



మెదక్ జిల్లా పాపన్నపేట మండల కేంద్రంలో నిర్వహించిన మండల బిజెపి విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ అందరం కష్టపడి పని చేస్తే మెదక్ ఎంపీ సీటు బిజెపి గెల్చుకోవడం కష్టమేమి కాదని, దుబ్బాక మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు అన్నారు. పార్టీ కార్యకర్తలు బూతు స్థాయి కార్యకర్తలు, కేంద్ర ప్రభుత్వం సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరంగా వివరించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా గడ్డం శ్రీనివాస్ మెదక్ జిల్లా బిజెపి జిల్లా ఇంచార్జీ పంజా విజయ్ కుమార్, పాపన్నపేట బిజెపి కార్యకర్తలు, మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు తీర్చటం కోసమే ఫిర్యాదుల పెట్టె






**- నియోజక వర్గంలో ప్రతి గ్రామంలో ఏర్పాటు**

**- కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

కామారెడ్డి నియోజక వర్గంలో ఏ సమస్య ఉన్న కాగితం పై రాసి ఫిర్యాదుల పెట్టెలో వేస్తే వారంలోగా సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తాను అందుబాటులో ఉన్నా లేకున్నా ప్రజలకు ఇబ్బందులు పడవద్దు అనే ఉద్దేశ్యంతో పిర్యాదుల పెట్టేను ఏర్పాటు చేశానన్నారు. నియోజక వర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం గ్రామ గ్రామాన ఏర్పాటు చేస్తున్న పిర్యాదు పెట్టెలను ఆదివారం అన్ని మండలాలలో ఒక్కో చోట కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యలు తీర్చటం కోసమే ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు చేశామని, నియోజక వర్గంలోని ప్రతి గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉంటుందన్నారు. ఏ సమస్య ఉన్న కాగితం పై రాసి పెట్టెలో వేస్తే వారంలోగా సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని, తాను అందుబాటులో ఉన్నా లేకున్నా ప్రజలకు ఇబ్బందులు పడవద్దు అనే పిర్యాదుల పెట్టే ఏర్పాటు చేశామన్నారు. కామారెడ్డి పట్టణంలోని రైల్వే కమాన్ అంబెద్కర్ ఉగ్రహం వద్ద ప్రజా సమస్యలపై ఫిర్యాదుల పెట్టెను ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ప్రారంభించారు.

## ముత్యంపేట వ్యక్తిపై ఎస్సి, ఎస్టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలి



టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

జిల్లాలోని దోమకొండ మండలం ముత్యంపేట గ్రామంలో షేర్ చాట్ లో వచ్చిన పోస్టును తన స్టేటస్ లో పెట్టుకున్నందుకు గొండ్ల నర్సింలు అనే ఒక దళిత కుల వ్యక్తిని ఉద్దేశించి, దళిత జాతిని ఉద్దేశించి, కులం పేరు తో దుషిస్తూ దుర్భషాలాడి,నీచంగా మాట్లాడిన చికోటి మహేందర్ రెడ్డి అనే వ్యక్తి యొక్క అహంకారాన్ని దించాలని, అతనిపై ఎస్సీ,ఎస్టీ,అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరుతూ ముత్యంపేట దళిత కులస్తులు దోమకొండ పోలీస్ స్టేషన్ కు వచ్చి అతనిపై ఆదివారం పిర్యాదు చేసారు. గ్రామస్తులకు అండగా బి ఎస్ పి రాష్ట్ర ఈ సి సభ్యులు బట్టెంకి బాల్ రాజు,జిల్లా అధ్యక్షులు హరిలాల్ నాయక్,అంబారిపేట ఎంపీటీసీ ఫిరంగి రాజేశ్వర్, కామారెడ్డి అసెంబ్లీ ఇంచార్జి తమ్మడి స్వామి,దోమకొండ మండల అధ్యక్షులు నత్తి జీవన్, నక్క నరేష్, గజ్జెల రవీందర్, ముత్యంపేట్ ఎస్సి కులస్తులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (12-02-24)_times of varha main (13-2).qxd 2/12/2024 5:58 AM Page 3


టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
12-02-2024


# బిజెపి పార్టీ కార్యాలయంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ వర్ధంతి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ వర్ధంతి సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులచారి గారు మాట్లాడుతూ... భారతమాత ముద్దుబిడ్డ..భారతీయ జనసంఘ్ రెండోవ అధ్యక్షుడు భారతీయ జనతా పార్టీ మూల సిద్ధాంతం అయిన ఏకాత్మ మానవతా వాదం సిద్ధాంతాన్ని ప్రతిపాదించి అంత్యోదయ పథకం రూపకల్పన చేసిన భారతదేశంలోని చిట్టచివరి వ్యక్తికి కూడా అభివృద్ధి ఫలాలు అందాలని సంకల్పించిన గొప్ప వ్యక్తి పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ అని కొనియాడారు. ఆనాటి ప్రధానమంత్రి నెహ్రూ అనుసరిస్తున్న, ముస్లిం సంతుష్టీకరణ, హిందూ ధర్మ వ్యతిరేక విధానాలను ఎదుర్కొనడానికి, భారతీయ సంస్కృతి సభ్యులతో, జాతీయ భావాలతో కూడుకున్న రాజకీయ పార్టీని స్థాపించాలనే ఉద్దేశంతో పండిత దీనదయాళ్ ఉపాధ్యాయ, అటల్ జీ, జగన్నాథ రావు జీ, సుందర్ సింగ్ భాండారి లాంటి మరికొందరు యువకులతో కలిసి డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ 1951 అక్టోబరు 21న ఏర్పాటు చేసిన జనసంఘ్ పార్టీకి ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ఈ జన్ సంఘ్ పార్టీకి మొదటి ప్రధాన కార్యదర్శిగా దీనదయాళ్ జీ ఎన్నికైనారని తెలిపారు. డా క్ట ర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ మరణం తర్వాత జనసంఘ్ నామరూపాలు లేకుండా పోతుందని ఆశించిన వారి ఆలోచనలను తలకిందులు చేస్తూ పార్టీని దేశవ్యాప్తంగా పటిష్ఠపరచిన ఘనత దీనదయాళ్‌జీకే దక్కుతుందని అన్నారు. డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ మరణానంతరం జన సంఘ్ అధ్యక్షులుగా కూడా పనిచేశారని తెలిపారు. సమున్నత భారతావని కోసం కలలు కని ఏకాత్మ మానవవాదాన్ని ప్రవచించి దేశం కోసం జీవితాంతం పాటుపడి, చివరకు ప్రాణాలను సైతం త్యాగం చేసిన గొప్ప వ్యక్తి దీన్ దయాళ్ ఉపాధ్యాయ అని అన్నారు. ఏకాత్మతా మానవతా వాదం సిద్ధాంతం ద్వారానే భారతీయ జనతా పార్టీ 2 సీట్ల నుంచి 302 సిట్ల వరకు గెలవడానికి కారణమని, ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా అవతరించి దానికి కారణం, దేశంలో అత్యధిక రాష్ట్రంలలో బిజెపి ప్రభుత్వాలు ఎర్పడనకి కారణం అన్నారు. దీన్ దయాళ్ ఉపాధ్యాయ అంత్యోదయ విధానాన్ని అమలు చేయడంలో భాగంగా ఉజ్వల యోజన, జన్ ధన్ ఖాతాలు, ప్రధాని ఆవాస్ యోజన, ప్రధాన మంత్రి సడక్ యోజన, స్వచ్ఛ భారత్ మిషన్, దీన్ దయాళ్ గ్రామజ్యోతి యోజన, దీన్ దయాళ్ కౌశల్ యోజన, సుకన్య సమృద్ధి యోజన, బేటీ బచావో-బేటి పడావో ఇలా మొదలైన పథకాలతో పాటు సబ్ కా సాత్ సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్ అనే నినాదంతో అందరికీ తను నిర్దేశించిన లక్ష్యాల ఫలాలు అందించాలని భారత ప్రభుత్వం దృఢ సంకల్పంతో ముందుకు సాగుతోందన్నారు. పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ అంత్యోదయ స్ఫూర్తితో సబ్ కా సాత్... సబ్ కా వికాస్... సబ్ కా విశ్వాస్... సబ్ కా ప్రయాస్... లక్ష్యంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పని చేస్తు దేశంలో చిట్టచివరి వ్యక్తికి కూడా ప్రభుత్వ ఫలాలు అందేలా కృషి చేశారని గుర్తు చేశారు. బిజెపికి పటిష్ట పునాదులు వేసిన పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ వర్ధంతి సందర్భంగా భరతమాత ముద్దుబిడ్డకు భారతీయ జనతాపార్టీ నిజామాబాద్ జిల్లా శాఖ తరపున ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోతన్కర్ లక్ష్మీనారాయణ, అంబదాస్, మల్లేష్ యాదవ్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# విద్యారంగానికి తక్కువ బడ్జెట్ కేటాయించిన ప్రభుత్వం



- జిల్లా కేంద్రంలో నిరసన తెలిపిన ఎస్ఎఫ్ఐ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్

మెదక్ జిల్లా కేంద్రంలో ఆదివారం ఎస్ఎఫ్ఐ నాయకులు చౌరస్తా వద్ద నిరసన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రాష్ట్ర బడ్జెట్లో విద్యా రంగానికి తీవ్ర అన్యాయం చేసారని ఆరోపిస్తూ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జగన్ ఆద్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. విద్యా రంగానికి 21 వేల కోట్లు కేటాయించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బడ్జెట్లో 30 శాతం నిధులు విద్యారంగానికి కేటాయించాలని, విద్యార్థులు చదువుకోవడానికి అన్ని సౌకర్యాలు కల్పించడానికి, విద్యా రంగం యొక్క గొప్పతనాన్ని గుర్తుంచుకొని 30 శాతం నిధులు విద్యారంగానికి కేటాయించాలని వారు డిమాండ్ చేశారు.

# కోతుల బెడద నుండి కాపాడండి



టైమ్స్ అఫ్ వార్త హవేలీ ఘనపూర్ మెదక్

మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్ మండల కేంద్రంలో కోతుల సంచారం ఎక్కువ అవడంతో కోతుల బాధ నుంచి రక్షించాలని హవేలీ ఘనపూర్ ప్రజలు కోరుతున్నారు. ఇళ్లలో చొరబడి నిత్యవసర వస్తువులు చిందర వందరగా చేస్తున్నాయని, మహిళలపైకి, చిన్నపిల్లలపైకి వస్తున్నాయని, ఏదైనా వస్తువులు పట్టుకెళ్ళినప్పుడు గాయపరుస్తున్నాయని, కోతుల బెడద నుండి ప్రజలను రక్షించాలని, లేనిచో పిల్లలు పాఠశాల కు వెళ్లేటప్పుడు ఆందోళన చెందుతున్నారని, రోజు భయపడుతూ పిల్లల్ని పాఠశాలకు పంపించవలసి వస్తుందని, కోతుల బారిన పడి పలువురు గ్రామస్తులు గాయాల పాలైన ఘటనలు కూడా ఉన్నాయన్నారు. ప్రభుత్వ అదుకారులకు, ప్రజా ప్రతినిధులకు తమ బాధలు కనిపించడం లేదా అని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# దేశవ్యాప్త సమ్మెను సింగరేణిలో విజయవంతం చేయాలి

## సమ్మె విజయవంతానికి జేఏసీ ఏర్పాటు చేయాలి





టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

దేశవ్యాప్త కార్మిక,కర్షకుల సమ్మెను ఫిబ్రవరి 16న సింగరేణిలో విజయవంతం చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) బ్రాంచ్ అధ్యక్షుడు వెంకటస్వామి, ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్ లు ఆదివారం ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఫిబ్రవరి 16న జరిగే దేశ వ్యాప్త సమ్మెలో సింగరేణి కార్మికులు బొగ్గు క్షేత్రాలను వేలం పాట వేస్తున్న కేంద్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పే విధంగా సమ్మెలో పాల్గొని,విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. సిఐటియు, ఏఐటీయూసి, ఐఎన్టియుసి, హెచ్ఎంఎస్ సంఘాలతో పాటు రైతు సంఘాలు చేస్తున్న సమ్మెను జయప్రదం చేయాలన్నారు.బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కేంద్రంలో రెండవసారి అధికారంలోకి వచ్చాక, కోల్ ఇండియాలో నడుస్తున్న బొగ్గు గనులను సైతం వేలంపాటలో పెట్టి, ప్రభుత్వ రంగ సంస్థ అయినా కోలిండియాను నిర్వీర్యం చేయడమే కాక,సింగరేణి ఎక్స్ప్లోరేషన్ పేర ఖర్చు చేసిన నాలుగు బొగ్గు క్షేత్రాలను సైతం వేలం పాటలో పెట్టి,బడా కార్పొరేట్లకు, పెట్టుబడిదారులకు అప్పగించే విధంగా వేలంపాట్ల చట్టాన్ని తీసుకువచ్చారని ఆరోపించారు.దానితోపాటే చెల్లింపులో తేడాలు, కాంట్రాక్టు కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు, అసంఘటిత కార్మికులకు కనీస వేతనాలు లేకుండా చేస్తున్న విధానాలతో పాటు పని గంటలు పెంచే విధంగా కార్మిక చట్టాలను కుదించి, సమ్మె చేసే హక్కును సైతం కాల రాసే విధంగా చేస్తున్న ప్రభుత్వ వ్యతిరేక విధానాలను దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగ సంస్థలలో తోపాటు ప్రైవేటు సంస్థల్లో పనిచేస్తున్న కార్మిక వర్గం వ్యతిరేకిస్తూ, చేస్తున్న సమ్మెకు రైతు సంఘాలు సైతం మద్దతు తెలుపుతున్నాయన్నారు.సింగరేణిలో సైతం పెండింగ్ సమస్యలైన అలవెన్స్ లపై ఐటి మాఫీ, సొంతింటి పథకం వంటి సమస్యలపై కార్మికులందరూ కలిసి వచ్చి, దేశవ్యాప్తంగా జరుగు సమ్మెలో సింగరేణి కార్మికులు పాల్గొని, విజయవంతం చేయాలని కోరారు. సింగరేణిలో సమ్మె విజయవంతానికి సింగరేణిలో గెలిచిన సంఘాలు పెద్దన్న పాత్ర పోషిస్తూ, అన్ని యూనియన్లను కలుపుకొని జేఏసీగా ఏర్పాటు చేసి, ముందుకు పోవాల్సిందిగా సూచించారు

# మార్చి మూడున నిజామాబాద్ జిల్లా పద్మశాలి సంఘం ఎన్నికలు

## వివరాలు వెల్లడించిన జిల్లా అధ్యక్షుడు దీకొండ యాదగిరి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా పద్మశాలి సంఘం ఎన్నికలు మార్చి 3న నిజామాబాదు నగరంలోని పద్మశాలి ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు దీకొండ యాదగిరి చెప్పారు. జిల్లా కేంద్రంలోని పద్మశాలి సంఘ భవనంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో యాదగిరి మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ కోసం జిల్లా పద్మశాలి సంఘం సలహాదారులు డాక్టర్ సత్యనారాయణను ఎన్నికల అధికారిగా నియమించినట్లు పేర్కొన్నారు. అధ్యక్ష ప్రధాన కార్యదర్శితో పాటు మొత్తం 21 పదవులకు ఎన్నికలు జరుపుతామన్నారు.ఈ నెల 14 నుంచి 16 వరకు నామినేషన్ల స్వీకరణ, 17న స్క్రూటినీ, 18నుంచి 19 వ తేదీ వరకు ఉపసంహరణ ఉంటుందని చెప్పారు. ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే వారు ఎన్నికల అధికారి డాక్టర్ సత్యనారాయణకు నామినేషన్లు సమర్పించాలని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 2354 మంది ఓటర్లు ఉన్నారని యాదగిరి వివరించారు. జిల్లా సంఘంలో ఉన్న వ్యక్తిగత సభ్యులతో పాటు 297 గ్రామసంఘాలు, 81 తర్పా సంఘాలు నామినేట్ చేసిన సభ్యులు మార్చి 3వ తేదిన జరిగే ఎన్నికల్లో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి పుల్గం హన్మాండ్లు, సలహాదారులు రాపెల్లి గురుచరణ్, కోశాధికారి గుడ్ల భూమేశ్వర్, సంఘం ప్రతినిధులు లక్కవత్రి దేవిదాస్, పోతుల నారాయణ, యేముల సూర్యప్రకాష్, కొండ గంగాచరణ్, చింతల గంగాదాస్ పాల్గొన్నారు.

# లింగంపల్లి లో పయనీర్ కంపెనీ ఆధ్వర్యంలో మొక్కజొన్న కోత దినోత్సవం





టైమ్స్ అప్ వార్త - సదాశివనగర్

కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలంలోని లింగంపల్లి గ్రామంలో పయనీర్ కంపెనీ ఆధ్వర్యంలో మొక్కజొన్న కొత దినోత్సవం నిర్వహించారు. పయనీర్ కంపెనీ సిబ్బంది హరీష్ కుమార్ మాట్లాడుతూ వర్షాకాలం అనువైన రకం పి 3302 అనే రకం మొక్కజొన్న వేసుకొని చీడ పీడలను తట్టుకోని ఇతర హైబ్రిడ్ లతో పోలిస్తే రోగాలలో తట్టుకునే శక్తి అధికంగా ఉంటుందని ఆయన తెలియజేశారు. అలాగే నల్లరేగడి భూముల్లో పి 3401 అనే మొక్కజొన్న రకం అధిక దిగుబడిని వస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు

# యువత సంఘ సేవకు ముందు రావటం హర్షించదగ్గ పరిణామం

## నగర మేయర్ దండు నీతూ కిరణ్



టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

సమాజ సేవలో ఈ తరం యువత ముందుకు రావడం హర్షించదగ్గ విషయమని నగర మేయర్ దండు నీతూ కిరణ్ అన్నారు. పోచమ్మ గల్లి ఎస్సీ మాల సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారణానికి మేయర్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. నూతనంగా ఎన్నికైన సభ్యులతో నగర మేయర్ దండు నీతూ కిరణ్ ప్రమాణ స్వీకారం చేయించారు. సంఘ అధ్యక్షుడు పులి జైపాల్,నీలగిరి చందు, ఇతర కార్యవర్గ సభ్యులందరు, యువకులు చిన్న వయసులోనే సంఘ సేవకు ముందుకు రావటం పట్ల వారిని ప్రత్యేకంగా అభిమానించారు. దశాబ్ద కాలంగా జిల్లాలోనే అతి పెద్ద మాల సంఘంగా గుర్తింపు పొంది ఐక్యతకు నిదర్శంగా నిలుస్తున్న గల్లి సభ్యులకు శుభాకంక్షాలు తెలిపారు.నూతంగా ఎన్నికైన సభ్యులు సంఘం ఖ్యాతిని పెంచే విధంగా ముందుకు సాగాలని,అందరికి ఆదర్శంగా ఉండాలని, సంఘ అభివృద్ధికి ఎప్పటికి వెన్నంటే ఉంటామని హామీ ఇచ్చారు.నూతన కార్యవర్గ సభ్యులు పులి జైపాల్, నీలగిరి చందు, కోశాధికారి తర్ల రాజేంద్ర ప్రసాద్, గౌరవ అధ్యక్షుడు బక్కోళ్ల గంగాధర్, ఉపాధ్యక్షుడు గజ్జల శంకర్,అసది రాకేష్, ఎల్మల లక్ష్మి, సహాయ కార్యదర్శులు తర్ల రమేష్, ఎల్మల అభిలాష్, ఎడ్ల సత్యమ్మ, ఆర్గనైజింగ్ కార్యదర్శి బక్కోళ్ల నిరంజన్ రాజ్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యకమంలో స్థానిక కార్పొరేటర్ అక్బర్ హుస్సేన్, యస్సి కార్పొరేషన్ ఈ డి దయానంద్, జమాతే ఇస్లాం హింద్ జిల్లా అధ్యక్షుడు షైక్ హుస్సేన్, సంఘ పెద్దలు రాజారామ్, నీలగిరి రాజు,అశోక్,సుశీల్, సురేష్, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సాఫ్ట్ బాల్ పోటీలలో జిల్లా జట్టుకు తృతీయ స్థానం



టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

రాష్ట్రస్థాయి సాఫ్ట్బాల్ ఛాంపియన్షిప్ పోటీలలో నిజామాబాద్ జిల్లా బాలుర జట్టు తృతీయ స్థానం సాధించింది. ఈనెల 10 నుంచి 11 వరకు జిల్లా పరిషత్ హై స్కూల్ ధర్మసాగర్ క్రీడామైదానం హనుమకొండ జిల్లాలో జరిగిన 9వ జూనియర్ రాష్ట్ర బాలుర సాఫ్ట్ బాల్ పోటీలలో జిల్లా జట్టు తృతీయ స్థానం కోసం జరిగిన మ్యాచ్లో మహబూబ్నగర్ జట్టుపై తల పడింది. ఈ మ్యాచ్ లో 4 - 3 పరుగుల తేడాతో గెలుపొంది తృతీయ స్థానాన్ని దక్కించుకుంది. జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షు వి. ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగా మోహన్ నాయకత్వంలో జిల్లా క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో ప్రతిభ సాధించడం గమనార్హం. ఈ సందర్భంగా జరిగిన ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథి రాష్ట్ర సాఫ్ట్ బాల్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ సాంబశివరావు, ప్రత్యేక ఆహ్వానితులు స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రాజు, రాష్ట్ర సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్ చేతుల మీదుగా ట్రోఫీ, మెడల్స్ అందుకున్నారు.ఈ టోర్నమెంట్ లో ఆల్ రౌండ్ ప్లేయర్ అవార్డును కళ్యాణ్ రాజ్ (ఆర్మూర్) అందుకున్నాడు. జట్టుకు కోచ్ మేనేజర్లుగా మర్కంటి గంగా మోహన్, ఈ. నరేష్, అనిల్ వ్యవహరించారు.

# ప్రజల బడ్జెట్ ను ప్రవేశపెట్టిన ప్రజా ప్రభుత్వం

## జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి



టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొట్టమొదటిసారి ప్రజలకు మేలు జరిగే విధంగా బడ్జెట్లో కేటాయింపులు జరిగాయి అని నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మేలు చేసే విధంగా ఇచ్చిన మాట కొరకు ఆరు గ్యారెంటీలు అమలు చేయడానికి 53,196 కోట్లు కేటాయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్కను అభినందిస్తున్నామన్నారు. ఇచ్చిన మాటను మరిచిపోయేది కాదు కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడం జరుగుతుందని, అందులో భాగంగానే ఇండ్ల నిర్మాణం కొరకు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ప్రజల కొరకు గానీ, అన్ని వర్గాల అభివృద్దే ధ్యేయంగా నిధులు కేటాయించడంపై హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా రైతులను ఆదుకోవడానికి త్వరలోనే రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని చెప్పడం, అదేవిధంగా వ్యవసాయానికి భారీ నిధులు కేటాయించడం రైతన్నకు మరింత ఊరటను కల్పిస్తుందన్నారు. రానున్న రోజుల్లో ప్రజల క్షేమమే ధ్యేయంగా ప్రజల కొరకే ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
12-02-2024
4

## కోర్టు హక్కుపై విద్యార్థి దశలోనే అవగాహన పెంచుకోవాలి

**భూపాల్ పల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శకుంతలాదేవి**

**గూపన్పల్లి పాఠశాలలో "స్టూడెంట్ క్యాబినెట్ ఎన్నికలు"**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం

ప్రజాస్వామ్యంలో ఎన్నికలు చాలా కీలకమైనవని, ఓటు హక్కు పై అవగాహన విద్యార్థులు పాఠశాల వయసులోనే పెంపొందించుకోవాలని గూపన్ పల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ. శకుంతలా దేవి అన్నారు. పాఠశాలలో స్టూడెంట్ క్యాబినెట్ ఎన్నుకోవడానికి ఎన్నికల ప్రక్రియను నిర్వహించినానంతరం ఆమె మాట్లాడారు. భవిష్యత్తులో నిజాయితీగల నాయకులను ఎన్నుకునే అవగాహనను విద్యార్థులకు కల్పించడం పాఠశాల బాధ్యత అని ఆమె అన్నారు. స్టూడెంట్ క్యాబినెట్ లో ఎన్నికైన విద్యార్థులను ఆమె అభినందించారు. ఎన్నికలు నిర్వహించడం ద్వారా హెడ్ బాయిగా సాయి కార్తీక్, డిప్యూటీగా అబ్దుల్ రెహమాన్, హెడ్ గర్ల్ గా అనుష్క, డిప్యూటీగా అఖిల, డిసిప్లిన్ సెక్రెటరీగా హబీబా, డిప్యూటీగా కళ్యాణ్ రామ్, ఫుడ్ అండ్ వాటర్ సెక్రటరీగా సానియా, డిప్యూటీగా శ్రీకాంత్, కల్చరల్ అండ్ గేమ్స్ సెక్రటరీగా అసిఫా , డిప్యూటీగా భరత్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మంజులత, జయసాగర్, కృష్ణారెడ్డి, శ్రీరామ లక్ష్మణ్, నాయని అంజయ్య , ఉమాదేవి, ఘనపురం దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఐదవ తరగతి ప్రవేశ పరీక్ష




టైమ్స్ ఆఫ్ వార్త . మెండోరా

బాల బాలికలకు 5వ తరగతి గురుకుల ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లుగా సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుదర్శన్ తెలిపినారు 23 విద్యార్థులు ప్రవేశపరీక్షకు గైరాజర్ అయినట్లుగా తెలిపినారు పోచంపాడు చౌరస్తా లోని గురుకుల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ బాలుర పాఠశాల ప్రిన్సిపాల్ తారా సింగ్ ప్రవేశ పరీక్షకు విద్యార్థులకు తగు ఏర్పాట్లు చేసినారు

## హైకోర్టు జడ్జి అలిశెట్టి లక్ష్మినారాయణకు ఘన స్వాగతం



టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలిశెట్టి లక్ష్మినారాయణకు నిజామాబాద్ జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల ఘన స్వాగతం పలికారు. ఆదివారం ఆయన నిజామాబాద్ జిల్లాలోని బాసర లో గల సరస్వతి దేవాలయ పుణ్యక్షేత్రాన్ని దర్శించుకునేందుకు ఆయన జిల్లాకు విచ్చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ కు చేరుకున్న హైకోర్టు జడ్జి అలిశెట్టి లక్ష్మినారాయణకు జిల్లా జడ్జి సునీత కుంచాల పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అదేవిధంగా నిజామాబాద్ టౌన్ ఏసిపి కిరణ్ కుమార్ సైతం పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం పోలీసు బృందం వారు గౌరవ వందనాన్ని జిల్లా హైకోర్టు జడ్జ్ కు సమర్పించారు.

## సోమయ్య ఆశయాలు కొనసాగించాలి

**సి పి యం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి**



టైమ్స్ ఆఫ్ వార్త మోతె

కోదాడ మోతె కిలుకాని సోమయ్య ఆశయాలు కొనసాగించాలని సి పి యం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు ఆదివారం మండల పరిధిలోని లాల్ తండా అవాస గ్రామం కీలుకాని నగర్ లో కీలుకాని సోమయ్య 11 వ వర్ధంతి కార్యక్రమం లో సోమయ్య స్థూపం వద్ద చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ భూమి భుక్తి విముక్తి కోసం ప్రజా ఉద్యమాలు సాగిస్తున్న సమయంలో ప్రజల పక్షాన నిలబడి తన పాత్ర నిర్వహించిన నాయకుడు సోమయ్య ఆశయాలు కొనసాగించాలని కోరారు ఈ కార్యక్రమం లో సి పి యం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టి పల్లి సైదులు మండల కార్యదర్శి ములుకురి గోపాల్ రెడ్డి సోమయ్య కుమారులు కిలుకాని లక్ష్మణ్ వెంకన్న గుంట గాని యేసు డి శ్రీనివాస్ కిన్నెర పోతయ్య కాంపాటి శ్రీను తదతరులు పాల్గొన్నారు

### విద్యారంగాన్ని విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వం

# విద్యారంగానికి బడ్జెట్లో తీరని అన్యాయం

టైమ్స్ అఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగాన్ని విస్మరించి, తీవ్ర అన్యాయం చేసిందని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్ ఆరోపించారు. ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అసెంబ్లీ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓటన్ బడ్జెట్లో విద్యారంగానికి కేవలం 7.8శాతం మాత్రమే నిధులు కేటాయి ంచిందని, విద్యా రంగానికి 21,389 కోట్లు కేటాయించిన గత బడ్జెట్ తో పోల్చినప్పుడు కేవలం 2296 కోట్లు మాత్రమే పెంచారని, మొత్తం బడ్జెట్ తో పోలిస్తే కేవలం 1.31 శాతం మాత్రమే పెరుగుదల ఉందన్నారు. ఇది చాలా తక్కువ బడ్జెట్ అని, ఈ నిధులతో ప్రస్తుతం ప్రభుత్వ విద్యరంగాన్ని ఏమాత్రం అభివృద్ధి కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టో పెట్టినట్టు ప్రతి మండలంలో తెలంగాణ మోడల్ ఇంటర్నేషనల్ పాఠశాలలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి కేటాయించింది కేవలం 500 కోట్లు మాత్రమేనని, దీంతో వాటిని ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పాలనలో యూనివర్సిటీలు దెబ్బతిన్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తర్వాత మెస్, భవనాలు, ఖాళీల భర్తీలు, మౌలిక సదుపాయాలు కల్పిస్తామని, ప్రతి యూనివర్సిటీకి అభివృద్ధి నిధులు మంజూరు చేస్తామని, ఉమ్మడి జిల్లా కేంద్రాలలో నూతన యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. కానీ యూనివర్సిటీ అభివృద్ధి కోసం కేవలం 500కోట్లు మాత్రమే కేటాయించారని, రాష్టాలు ఉన్న 11 యూనివర్సిటీలకు కనీస నిర్వహణకు సైతం ఈ నిధులు సరిపోవని తెలిపారు. పాఠశాల, విద్యా రంగంలో ఖాళీల భర్తీ, మధ్యాహ్న భోజనం నిధులు, ఏకోపాధ్యాయ పాఠశాలలో నూతన భవనాలు, లైబ్రరీ, మూత్రశాలలు, మౌలిక సదుపాయాల కేటాయించడం మొదలు సరిపోవు అన్నారు. అదేవిధంగా గురుకులాల నిర్మాణం కోసం కేటాయించిన 1546 కోట్ల రూపాయలు సైతం సరిపోవని, రాష్ట్రంలో 800పైగా గురుకులాలకు సొంత భవనాలు లేవని, ఉన్న గురుకుల సైతం సరైన సదుపాయాలు లేవని, వీటిపై దృష్టి సారించాలని సూచించారు. గత 6ఏండ్ల నుండి స్కాలర్ షిప్, రియంబర్స్మెంట్ బకాయిలు 7200 కోట్లు పెండింగ్లో ఉన్నాయని,వాటికి నిధులు కేటాయించాలని, సంక్షేమ వసతి గృహాలకు గత సంవత్సరం నుండి మెస్ చార్జీలు పెండింగ్లో ఉన్నాయని, వాటి ప్రస్తావన సైతం బడ్జెట్లో లేదన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం లాగా కాకుండా 15శాతం నిధులు విద్యారంగానికి కేటాయిస్తామని హామీ ఇచ్చి, కేవలం 7.8శాతం నిధులు మాత్రమే కేటాయించారని, నిధులు పెంచి, విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

# ఉపాధ్యాయులు గొప్ప మానవతా వాదులు



టైమ్స్ ఆఫ్ వార్త మోతె

ఉపాధ్యాయులు గొప్ప మానవతా వాదులు అని రిటైర్ ఉపాధ్యాయులు కుక్కడపు రంగయ్య దశరథ రామిరెడ్డి లు అన్నారు ఆదివారం మండల పరిధిలోని రాఘవపురం ఎక్స్ రోడ్డు లోని పిఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం 19 83 84 పదవ తరగతి బ్యాచ్కు చెందిన విద్యార్థుల విద్యార్థులు 40 సంవత్సరాల క్రితం చదువుకున్న వారందరూ కలిసి చదువు చెప్పిన గురువులకు ఘనంగా సన్మానం చేసి పాదాభివందనం చేశారు అనంతరం కార్యక్రమాలు ఉద్దేశించి పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో రిటైర్ ఉపాధ్యాయులు కుక్కడపు రంగయ్య దశరథ రామిరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి చాలా ఉన్నతమైనదని ఉపాధ్యాయులు తమను తాము కరిగిపోతూ వెలుగును పంచి ఉన్నతమైన లక్ష్యయాలను చేరుకునే దిశగా విద్యార్థులను తరగతి గదిలోలలోని భవిష్యత్తుకు పునాదులు వేసిన మహోన్నతుడు ఉపాధ్యాయుడిని తెలిపారు పిల్లల ను విద్యా బుద్ధులు నేర్పి లక్ష్యాలకు చేరుకునే విధంగా తీర్చిదిద్దే గొప్ప మానవతావాదులని కొనియాడారు గురువులు చెప్పిన విద్యను సక్రమంగా వినియోగించుకున్న వారు ఉన్నతమైన లక్ష్యాలను చేరుకొని ఉద్యోగులుగా వ్యాపారవేత్తలుగా వ్యవసాయ దారులుగా తమ తమ లక్ష్యాలను ఎంచుకొని జీవితంలో తమకంటూ ఒక ప్రత్యేకతను చాటుకున్న వారిని చూస్తుంటే మా జీవితం ధన్యమైందని సంతోషపడ్డారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంకు అధ్యక్షతన వహించిన సరసాని భీష్మ రెడ్డి కట్ల వెంకటరెడ్డి ఉమేష్ రెడ్డి నాయకత్వం వహించగా రిటైర్ యం ఈ ఓ పాటి ప్రభాకర్ రెడ్డి బి ఎల్ ఎన్ చారి నర్సిరెడ్డి అనంతలక్ష్మి శ్రీదేవి అనిత వెంకమ్మ చంద్రకళ దామోదర్ రెడ్డి శీనయ్య కనకయ్య ఎస్ వెంకన్న శ్రీనివాస్ రావు రామయ్య సత్తిరెడ్డి మల్లయ్య మోహన్ రావు పాల్గొన్నారు.

## ప్రజహిత యాత్రలో పాల్గొన్న కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ ధన్పాల్





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ తలపెట్టిన ప్రజహిత యాత్రలో కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్, ఇందూర్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, సంజయ్ తో కలిసి పాల్గొన్నారు. గ్రామ గ్రామనా తిరుగుతూ ప్రజలకు బిజెపి మోడీ పదేళ్లలో సాధించిన విజయాలు, సంక్షేమ పథకాలు వివరిస్తూ అనంతరం వారు మాట్లాడుతు ధన్పాల్ మాట్లాడుతూ కార్యకర్తల్లో కనపడుతున్న జోష్ చుస్తే సంజయ్ అన్న గెలిచిన తరువాత మనం చేసుకునే విజయోత్సవం రోజు అందరూ కలిసి చేసుకునే సంబరంలా కనపడుతుందని, జాతీయవాద సిద్దాంతం కోసం ఇదే ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అనేక మంది అమరులు కావడం జరిగిందని ఆయన అన్నారు. జమ్మికుంటలో సమ్మిరెడ్డి అన్న, జగిత్యాలలో రామన్న, గోపన్న, ముదిగంటి జితేందర్ రెడ్డి అన్న, మెట్ పల్లిలో మధుసూదన్ గౌడ్ అన్న ఇలా చెప్పుకుంటూ పోతే అనేక మంది అమరులు ఉన్నారని చెప్పారు. అటువంటి వీరులకు జన్మనిచ్చింది ఈ కరీంనగర్ గడ్డ అని, ఇంకోసారి కేంద్రంలో మోడీ ప్రభుత్వంపై మల్లోకసారి కరీంనగర్ గడ్డపై బిజెపి జెండా" అనే నినాదంతో మనము అందరము పనిచేయాలని,అక్కడ మోడీ చార్ సౌ పక్కా అంటున్నారని, తెలంగాణ ప్రజలు కాంగ్రెస్, టిఆర్ఎస్ కు దక్కా ఇవ్వడ్డం పక్కా అంటున్నారని, పార్లిమెంట్ ఉన్న నా అన్న దమ్ములకు, అక్కా చెల్లెలకు, అమ్మ, అయ్యలకు ఒకటే మనవి చేసారు. గత పది సంవత్సరాలుగా దేశంలో అవినీతి మచ్చ లేని ప్రభుత్వాన్ని మోడీ నడుపుతున్నారని, రైతులకు ఏడాదికి అరు వేల రూపాయలు ఇస్తున్నాడని, సబ్సిడి కింద యూరియా బస్తాలు ఇస్తున్నాడని, పాడికి గిట్టుబాటు ధర పెంచాడని, కరోనా కాలం నుంచి ఉచ్చితంగా రేషన్ ఇస్తున్నాడని అన్నారు. కరోనా సమయంలో 140 కోట్ల మంది ప్రజలకు ఉచ్చితంగా టీకాలు వేయించాడని, కోట్లాది మందికి స్వచ్ఛ భారత్ పథకం కింద మరుగుదొడ్లు కట్టించాడని, మహిళలకు ఉచ్చితంగా గ్యాస్ సిలిండర్లు అందించారని,మేకిన్ ఇండియా పేరుతో స్వదేశీ ఉత్పత్తిని పెంపొందించి దేశంలో ఉండే కోట్లాది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించారని, ముద్ర రుణాల పేరుతో వేల కోట్ల రూపాయలు అందించి గ్రామీణ పరిశ్రమలకు చేయూత అందించారని, అగ్రదేశాలుగా పేరు పొందిన అమెరికా, చైనా, రష్యా వంటి దేశాలకు ఏమాత్రం తీసిపోకుండా భారత దేశ రక్షణ వ్యవస్థను పటిష్ఠం చేశారని, పదవ స్థానంలో ఉన్న భారత ఆర్థికస్థితిని మెరుగు పరిచి నేడు ఐదవ స్థానంలో నిలబెట్టాడని, హిందువుల చిరకాల కోరిక రామామందిర నిర్మాణం పూర్తి చేశారని తెలిపారు. ఇలా చెప్పుకుంటూ పోతే అనేక విధాలుగా దేశం గత పదేళ్ళలో అభివృద్ధి సాధించిందని అయినప్పటికి ఇంకా మనము సాధించవలసిన విజయాలు అనేకం ఉన్నాయన్నారు. వీటన్నింటినీ సాధించి భారత్ విశ్వాగురువుగా ఎదగాలి అంటే భారతీయ జనతా పార్టీ మల్లోక్కసారి దేశంలో అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని,కాబట్టి ప్రజలందరూ ఒక్కసారి ఆలోచించండని, గడచిన పదేళ్లలో దేశంలో ఒక్క బాంబు పేలుళ్ల జరగలేదని,సైనికులపై దాడులు ఆగిపోయాయని, ప్రభుత్వంలో అవినీతికి అవకాశం ఇవ్వలేదని, ఇటువంటి నిజాయితీ పరుడైన, శత్రు దేశలగుడెలను గడ గడ లాడించే మోడీ మళ్ళీ ప్రధాన మంత్రి కావాలన్నారు. మన కరీంనగర్ ఛత్రపతి అయిన బండి సంజయ్ అన్న ఎంపీగా గెలుపించాలన్నారు.

## బిఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్స్ పై కేసు నమోదు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణానికి చెందిన ఇరువురు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు బెల్లం అశోక్, వికాస్ విక్కీ లపై కేసు నమోదు చేయడం జరిగిందని పట్టణ ఎస్సై పి చంద్రకుమార్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టణానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా వారియర్స్ బెల్లం అశోక్, వికాస్ విక్కి లు వాట్సాప్ గ్రూప్, ఫేస్బుక్ ఖాతాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి చెప్పులు దండా వేసి ఉన్నటువంటి ఫోటోలు షేర్ చేయడంతో వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఎవరైనా ఇతరులను అవమానపరిచే విధంగా లేదా రెండు వర్గాలకు, రెండు పార్టీలు చెందిన వ్యక్తులను రెచ్చగొట్టే విధంగా ప్రకటనలు చేసిన సోషల్ మీడియాలో పోస్ట్ లు చేసి, శాంతి భద్రతలకు భంగం కలిగించినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

TIMES OF VARTHA (12-02-24)_times of varha main (13-2).qxd 2/12/2024 5:58 AM Page 5



# సీఎం గారు విద్యార్థినిల ప్రాణాలకు గ్యారంటీ ఇప్పించండి

**టీఎస్ హెచ్.ఆర్.పి. డబ్ల్యూ.ఏ.వో వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ కడారి అన్నపూర్ణ యాదవ్**



టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

బతికుంటే బలుసాకైనా తిని బతుకొచ్చు అనే చందంగా వసతి గృహాల్లో ఉంటున్న విద్యార్థిని ల ప్రాణాలు గాల్లో దీపం లాగా ఉన్నాయని, విద్యార్థినిల ప్రాణాలకే గ్యారంటీ లేని నేటి రోజుల్లో తెలంగాణ ప్రజల కోసం ఆరు గ్యారంటీ స్కీమ్ లను అమలు చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి సిద్ధపడుతున్నార న్నారు. విద్యార్థినిలు తమ భవిష్యత్తు పై భరోసా సన్నగిల్లి కనుచూపు మేరలో తమ భవిష్యత్తుపై నీలి నీడలు కమ్ముకోవడంతో భవిష్యత్తుపై ఆశలు సన్నగిల్లి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని,ఆరు గ్యారంటీల అమలు దేవుడెరుగు ముందుగా విద్యార్థినిల భవిష్యత్తుకు గ్యారంటీ కల్పించాలని టీఎస్ హెచ్ఆర్పీడబ్ల్యూ ఏవో వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ కడారి అన్నపూర్ణ యాదవ్ డిమాండ్ చేశారు. భువనగిరి ఎస్సీ బాలికల వసతి గృహంలో ఇటీవల భవ్య,వైష్ణవి విద్యార్థినిలు ఆత్మహత్యలకు పాల్పడిన విషాదకర సంఘటన మరువకముందే సూర్యాపేటలోని టీఎస్ డబ్ల్యూ ఆర్. ఈ. ఐఎస్ బాలికల గురుకుల ంలో ఇంటర్ రెండవ సంవత్సరం విద్యనభ్యసిస్తున్న దగ్గుపాటి.వైష్ణవి ఆత్మహత్యకు పాల్పడడం విచారకరమన్నారు. వసతి గృహాల్లో ఇలా విద్యార్థినిలు వరుసగా ఆత్మహత్యలకు పాల్పడడం పై అనుమానాలు రేకెత్తుతున్నాయని, తెలంగాణ ప్రభుత్వం తక్షణమే స్పందించి వసతి,ఆశ్రమ, గురుకులాల పై సమగ్ర విచారణ చేపట్టి వసతి గృహాల్లో విద్యార్థినిల ఆత్మహత్యల వెనుక గల కారణాలను వెలుగులోకి తీసుకువచ్చి అందుకు బాధ్యులైన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు చేపట్టాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రతి వసతి ఆశ్రమ గురుకుల పాఠశాలకు ఒక సైకాలజిస్ట్ ను నియమించాలని, ఆత్మహత్యలకు పాల్పడిన విద్యార్థినిల కుటుంబానికి ప్రభుత్వం ఎక్స్గ్రేషియా ప్రకటించడంతోపాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కడారి అన్నపూర్ణ డిమాండ్ చేశారు.

## ఎమ్మెస్సీఫారం శివారులో ఇసుక ట్రాక్టర్ బోల్తా





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ డ్రైవర్ కు ఫిట్స్ రావడంతో అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తా కొట్టిన ఘటన ఎడపల్లి మండలంలోని ఎమ్మెస్సీఫారం గ్రామ శివారులో చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి.. ఎడపల్లికి చెందిన నసీర్ అనే వ్యక్తి ఎమ్మెస్సీఫారం శివారులో ఇసుక ను ట్రాక్టర్ లో లోడ్ చేసుకొని నిజామాబాద్ వైపు వెళుతుండగా ఎమ్మెస్సీఫారం శివారులోకి రాగానే డ్రైవర్ నసీర్ కు పీట్స్ వచ్చి ట్రాక్టర్ అదుపుతప్పి రోడ్డు ప్రక్కకు వెళ్లి బోల్తాపడింది. ఈఘటనలో డ్రైవర్ కు గాయాలు కాగా అతనిని నిజామాబాద్ లోని ఓ ఆసుపత్రికి తరలించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం



టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

సీఎం రిలీఫ్ ఫండ్ పథకం నిరుపేదల పాలిట వరమని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. నాగోల్ డివిజన్ పరిధిలోని బండ్లగూడా లలిత నగర్ కు చెందిన లావణ్య అనే మహిళ వెన్నుముక సమస్యతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక పరిస్థితి లేకపోవడంతో ఆమె కుటుంబ సభ్యులు ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డిని ఆశ్రయించారు. వారి దీన పరిస్థితిని సుధీర్ రెడ్డికి వివరించి సాయం చేయవలసిందిగా అభ్యర్థించారు. విషయం విన్న ఎమ్మెల్యే దేవి రెడ్డి సుదీర్ రెడ్డి చలించిపోయి, పేషెంట్ కు సంబంధించిన వివరాలను సేకరించి ఆపరేషన్ కు కావలసిన డబ్బుల వివరాలను ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేయడం జరిగింది. దీంతో లావణ్య వైద్య ఖర్చులకోసం లక్ష యాభై వేల రూపాయల ఎల్.ఓ.సీ. చెక్కు మంజూరు కావడం జరిగింది. ఈ చెక్కును బాధిత మహిళ కుమారుడు విష్ణు ప్రసాద్ కు ఆయన చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా హస్తినాపురం డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అందోజు. సత్యం చారి తో కలసి దేవి రెడ్డి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ రోగాల బారిన పడిన ప్రజలు మెరుగైన వైద్యం పొందేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం ప్రజలకు అన్నివేళలా తాను అందుబాటులో ఉంటూ ప్రజాసేవలో తరిస్తానని దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో నాగోల్ డివిజన్ అధ్యక్షులు చిరంజీవి పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంతో నష్టపోయిన మహిళకు సాయం




టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

అనాజ్ పూర్ గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం గ్రామపంచాయితి పక్కన ఉన్న నివాస భవనం మొదటి అంతస్తులో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. కోటగిరి విజయలక్ష్మి అనే మహిళ అద్దెకు ఉంటున్న ఇంట్లో ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంలో గృహపకరణాలు నగదు కాలి బూడిదయ్యాయి. ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వం తక్షణ సహాయం కింద ఇచ్చే పరిహారం లో భాగంగా అబ్దుల్లాపూర్మెట్ మండల తాసిల్దార్ రవీందర్ దత్తు అందించిన 5వేల రూపాయల నగదును బాధితురాలికి టిపిసిసి రాష్ట్ర ప్రధాన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి చేతుల మీదుగా అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి రాజేష్ గౌడ్, గ్రామ పెద్దలు, పాలెం శ్రీనివాస్ గౌడ్, ఎరుకలి బాలకృష్ణ గౌడ్, పోలోజు సురేష్, మండలి సత్తయ్య, ఏర్పుల సామయ్య, కండేగానీ, మహేందర్. ఏర్పుల నిరంజన్. ఏర్పుల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ముక్కోటి దేవతలను పూజించిన దక్కని ఫలం తల్లిదండ్రుల దీవెనతో సఫలం



టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

ముక్కోటి దేవతలను పూజించిన దక్కని ఫలం జన్మనిచ్చిన తల్లిదండ్రుల దీవెనలతో సఫలీకృతం అవుతుందని, ఈ సృష్టిలో ప్రత్యక్ష దైవం తల్లిదండ్రులు మాత్రమే అని శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం సతీష్ అన్నారు. శ్రీ చైతన్య పాఠశాల హయత్ నగర్ ఖల్సా బ్రాంచ్ లో తల్లిదండ్రుల సామూహిక పాదపూజోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు తమకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు భక్తిశ్రద్ధలతో పాదపూజ నిర్వహించి వారి ఆశీర్వచనాలు అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీ చైతన్య విద్యా సంస్థ ఏజీఎం సతీష్ మాట్లాడుతూ బిడ్డల పెంపకంలో తల్లిదండ్రుల పాత్ర కీలకమైందన్నారు. తల్లి తన ప్రాణాలను పణంగా పెట్టి నవ మాసాలు మోసి బిడ్డకు జన్మనిస్తుందని, తండ్రి తన రక్తాన్ని చెమటగా మార్చి వారికి విద్యాబుద్ధులు నేర్పించి వారి బంగారు భవిష్యత్తు కోసం బాటలు వేస్తాడన్నారు. తల్లిదండ్రులే బిడ్డలకు ప్రత్యక్ష దైవం అని పిల్లల భవిష్యత్తును అందంగా తీర్చిదిద్దిన తల్లిదండ్రులను వారి వృద్ధాప్యంలో కంటికి రెప్పలా చూసుకునే బాధ్యత బిడ్డలదేన్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన వ్యక్తిత్వ వికాస నిపుణులు సతీష్ మాట్లాడుతూ వృద్ధాప్యంలో తల్లిదండ్రులను ఆదరించని బిడ్డలు ముక్కోటి దేవతలను దర్శించుకున్న పుణ్యం దక్కదన్నారు. తల్లిదండ్రులతో రోజులో కొంత సమయం గడిపేలా బిడ్డలు వీలు చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం తల్లిదండ్రులు బిడ్డల మధ్య రక్త సంబంధం యొక్క గొప్పదనాన్ని గుర్తించేలా ఒక మంచి కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ వెంకట్ రెడ్డి, కోఆర్డినేటర్స్ రవి, జితేందర్, శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ కిరణ్మయి, వైస్ ప్రిన్సిపల్ శ్వేత, డీన్ మోహన్, ఇన్చార్జి ఉమాకాంత్, ఏవో శేఖర్, సి.సి.ఏ ఇన్చార్జులు పూజిత, కృష్ణవేణి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు

టైమ్స్ ఆఫ్ వార్త - బోధన్



ఆర్యవైశ్యుల కులదైవమైన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవ సందర్భంగా వాసవీ మాతకు ఆర్యవైశ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోధన్ పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ వద్ద గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనగా కుంకుమ పూజలు, అభిషేకాలను ఆలయ కమిటీ చేపట్టింది. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు గంజి వెంకటేశం, ప్రధాన కార్యదర్శి కంటాల రమేష్, కోశాధికారి పబ్బ మురళి, సహాయక సెక్రెటరీ బిల్ కంటి అనిల్, కొత్త రాజేశ్వర్ ,మాశేటి రమేష్, పార్శి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు నిత్యవసరకులు పంపిణీ



టైమ్స్ అఫ్ వార్త, మందమర్రి:-

పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని ఊరు మందమర్రి గ్రామంలో మా ఊరు సేవా సంఘం ఆధ్వర్యంలో పేదలకు నిత్యవసరకు పంపిణీ చేశారు. సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఎండి ఇబ్రహీం, అధ్యక్షులు పెద్ది రాజన్న ఆధ్వర్యంలో ఆదివారం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమానికి టిపిసిసి సభ్యుడు నూకల రమేష్ ముఖ్య అతిథిగా హాజరై, 20 మంది నిరుపేదలకు నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా నూకల రమేష్ మాట్లాడుతూ, ప్రతి నెల మా ఊరు సేవా సంఘం ఆధ్వర్యంలో పేదలకు సేవ చేయడం అభినందనీయమని, ఇటువంటి సేవా కార్యక్రమాలకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని తెలిపారు. అనంతరం ఇబ్రహీం, రాజన్న లు మాట్లాడుతూ, ప్రతి నెల మా ఊరు సేవా సంఘం ఆధ్వర్యంలో పేదలను గుర్తించి, వారికి సహాయం అందజేయడం జరుగుతుందని తెలిపారు. నేటి కార్యక్రమానికి సహకరించిన మంచిర్యాల నక్షత్ర జువెల్లర్స్ యాజమాని జైన నవీన్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎవరైనా సరే దాతలు ముందుకు వచ్చి, సంఘం ఆధ్వర్యంలో పేదవారికి సహాయం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ అటవీశాఖ అధికారి కనుకుంట్ల మల్లయ్య, సంఘం సభ్యులు పెద్ది లక్ష్మణ్, ఎండీ ముజాహిద్, పాలమాకుల భీంసేన్, రేగుళ్ల మల్లేష్, పల్లె అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఎల్లప్పుడూ అండగా ప్రజాసేవ సొసైటీ




టైమ్స్ అఫ్ వార్త, మందమర్రి:-

నిరుపేదలకు ఎలాంటి ఆపద వచ్చినా ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ వారికి ఎల్లప్పుడూ అండగా ఉండి, సహాయం అందించడంలో ముందుంటుందని సొసైటీ అధ్యక్షుడు షేక్ అజీమోద్దీన్ తెలిపారు. సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం నస్పూర్ సీతారాంపల్లి కి చెందిన కట్కెల పర్వతాలు పోచమ్మ కుటుంబానికి సీతారాంపల్లి వారి నివాసంలో 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు అందజేసి, చేయూతనందించారు. ఈ సందర్భంగా అజీమోద్దీన్ మాట్లాడుతూ, పర్వతాలు పోచమ్మ కుటుంబానికి ఎలాంటి ఆపద వచ్చినా సొసైటీ అండగా ఉంటుందన్నారు. గతంలో కరోనా సమయంలో ఎంతోమందికి సొసైటీ ఆధ్వర్యంలో సహాయ సహకారాలు అందించడం జరిగిందని, కరోనాతో మృతి చెందిన వారికి సైతం అంతక్రియలు నిర్వహించామని గుర్తు చేశారు. పేద ప్రజలకు ఆపద సమయంలో సొసైటీ ఏదో రూపంలో సహాయం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ బెల్లంపల్లి పట్టణ అధ్యక్షుడు ఓరం కవిరాజ్, సభ్యులు ఎండి జావిద్ పాషా, ఎన్ రాజు, గోల్కొండ జైచందర్ లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గ్రామ యూత్ కమిటీ ఎన్నిక

**నూతన యూత్ అధ్యక్షునిగా దాసరి యాకన్న ముదిరాజ్.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

ఆదివారం చిన్నగూడూరు మండలంలోని ఉగ్గంపల్లి గ్రామంలో మండల అధ్యక్షుడు మారబోయిన వెంకటేశ్వర్ల, యూత్ అధ్యక్షుడు దుండి వెంకన్న ఆధ్వర్యంలో గ్రామ యూత్ కమిటీ ఎన్నిక నిర్వహించారు. గ్రామ అధ్యక్షునిగా దాసరి యాకన్న ముదిరాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే ఎమ్మెల్సీ, ఎంపీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు నా వంతు కృషి చేస్తానని అలాగే కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేస్తానని తెలియజేయడం జరిగింది. అంతేకాకుండా నా ఎన్నికకు సహకరించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్, బ్లాక్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్, చిన్న గూడూరు వైసిపి పిల్లి వీరన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లూరి కృష్ణారెడ్డి, లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఎన్నికలో ఉపాధ్యక్షుడిగా జక్కుల మురళి, ప్రధాన కార్యదర్శిగా భర్తపురపు శ్రావణ్, కార్యదర్శిగా బుక్య శ్రీను, సభ్యులుగా చిత్తారి మధు, గుండాల అజయ్, ఆంగోతు మోహన్, చిత్తారి గంగరాజు, చిత్తారి మదర్, చిత్తారి మహేష్, బీసు ప్రశాంత్, ఎన్నికయ్యారు ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు గండ్ల భద్రయ్య, గౌరవ అధ్యక్షులు గండ్ల వెంకన్న, ఇదిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు దాసరి రాజు ముదిరాజ్, యాకన్న, మేఘ్య నాయక్, జగన్, నాగ్య, శ్రీను, శ్రావణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీలంకలో ఐఐటి క్యాంపస్..

న్యూఢిల్లీ : ప్రఖ్యాత ఇండియన్ ఇనిస్టూట్ ఆఫ్ టెక్నాలజి (ఐఐటి) మూడవ విదేశీ క్యాంపస్ శ్రీలంకలో ఏర్పాటు అయ్యే అవకాశం ఉంది. ఈ విషయాన్ని అధికారవర్గాలు ధృవీకరించాయి. గత నవంబర్లో శ్రీలంకలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఐఐటి ఏర్పాటు ప్రతిపాదన కూడా ఉంది. ఈ కీలక ఐటి విద్యాసంస్థ ఏర్పాటు విషయంలో శ్రీలంక ప్రభుత్వం ఇప్పటికే ఐఐటి మద్రాస్ అధికారవర్గాలతో సంప్రదింపులకు దిగింది. ఉన్నత స్థాయి అధికార బృందం చెన్నై క్యాంపస్ను సందర్శించింది. శ్రీలంకలో ఐఐటి ఏర్పాటు విషయంలో ప్రాథమిక చర్చలు జరిపింది. ఇప్పుడు ఇక ముందు జరిగే చర్చల నేపథ్యంలో ఇకపై శ్రీలంకలోని కాండిలో ఐఐటి ఏర్పాటుకు వీలుందని అధికారవర్గాలు తెలిపాయి. అయితే వెంటనే దీనిని పూర్తి స్థాయి అధికారిక ప్రకటనగా భావించరాదని స్పష్టం చేశారు. టాంజానియా, యుఎఇలలో కూడా ఐఐటి ఏర్పాటుదిశలో ఒప్పందాలు కుదిరాయి. తమ దేశంలోనూ ఐఐటి క్యాంపస్ల ఏర్పాటుకు బ్రిటన్ కూడా ముందుకు వచ్చింది. మిడిలిస్టుదేశాల నుంచి కూడా ప్రతిపాదనలు వెలువడుతున్నాయి.

TIMES OF VARTHA (12-02-24)_times of varha main (13-2).qxd 2/12/2024 5:58 AM Page 6



## విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ నూతన సంఘం ఏర్పాటు



**టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్**

మండల కేంద్రంలోని పంతంగి శ్రీనివాసచారి స్వగృహంలో బోనకల్ మండల తెలంగాణ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట మహిళకార్యదర్శి దేవరకొండ రమాదేవి, జిల్లా గౌరవ అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ చారి, జిల్లా అధ్యక్షులు అలవాల నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శికొత్తూరు రామాచారి, జిల్లా ఉపాధ్యక్షులు పంతంగి శ్రీనివాసచారి,ఖమ్మం నగర కమిటీ అధ్యక్షులు అనుగోజు నరహరి చారి,ప్రధాన కార్యదర్శి తాటికొండ రవీంద్ర చారి,మండల గౌరవ అధ్యక్షులు కొండపర్తి వీరభద్రాచారి సమక్షంలో నూతన బోనకల్ మండల తెలంగాణ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.మండల కమిటీ అధ్యక్షులుగా రావుట్ల వెంకటాచారి, ప్రధాన కార్యదర్శి తాటికొండ విశ్వజ్ఞాచారి, కోశాధికారిన%శీ%చర్లబ్రహ్మ(చంటి),ఉపాధ్యక్షులునంచర్ల వెంకట నరసింహాచారి,రెండవ ఉపాధ్యక్షులు రుద్రాక్షల మల్లికార్జునచారి, సహాయ కార్యదర్శిలు రావుట్ల లక్ష్మణచారి, చిట్టోజు కృష్ణమాచారి, పంతంగి సురేష్ చారి,వెగ్గేల%శీ%బ్రహ్మాచారి, ప్రచార కార్యదర్శులు బంగారు అప్పలాచారి, వజ్రాల రాధాకృష్ణమాచారి, రామ మడుగు సైదేశ్వరాచారి, మేడిద శ్రీనివాసచారి, మరో 11 మంది కార్యవర్గ సభ్యులు ఎన్నుకోవడం జరిగింది.నూతన మహిళా కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది, మహిళ అధ్యక్షురాలిగా చిట్టన్నోజు కళ్యాణి,మహిళ ప్రధాన కార్యదర్శిగా చిట్టోజు దుర్గ,కోశాధికారిగా పంతంగి రమాదేవి,మిగతా కార్యవర్గ సభ్యుల్ని ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు,రెబ్బలపల్లి బాబు చారి, ఎర్రోజు వెంకటాచారి, పెద్దోజు ప్రవీణ్, తాటికొండ వెంకటాచారి,జుజ్జోరి ఉపేంద్ర చారి, గుగ్గిళ్ళ వెంకటాచారి, కన్నకంటి సైదాచారి,వివిధ హోదాలో ఉన్న మండల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎఫర్ట్ సంస్థ ఆధ్వర్యంలో పూర్వ ప్రాథమిక విద్యపై కళాజాత బృందాలతో ప్రదర్శన



**టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్**

ఎఫర్ట్ సంస్థ ఆధ్వర్యంలో బోనకల్ మండలంలోని రాయన్నపేట, చొప్పకట్లపాలెం, చిన్న బీరవల్లి, లక్ష్మీపురం మరియు బ్రాహ్మణపల్లి గ్రామాలలోని ప్రజలకు అంగన్వాడీలోని పూర్వ ప్రాథమిక విద్యపై కళాజాత కార్యక్రమాలను కోటి కళా బృందం చేత ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కళాబృందం వారు పాటలు మరియు నాటికల ద్వారా ప్రజలకు, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, ఆరు సంవత్సరాల లోపు పిల్లలు ఉన్న తల్లిదండ్రులకు, గ్రామ ప్రజలకు అంగన్వాడి సెంటర్ల యొక్క ఉపయోగాలు వాటిలో అందుతున్నటువంటి సేవలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎఫర్ట్ సంస్థ సిబ్బంది మాట్లాడుతూ బోనకల్ మండలంలోని ఐదు గ్రామాలలో ఉన్న అంగన్వాడి సెంటర్లకు సన్ టీవీ మరియు చైల్డ్ రైట్స్ అండ్ యు సంస్థ సహకారంతో మండలంలోని ఐదు గ్రామాలలో ఉన్న అంగన్వాడీలలో మౌలిక వసతులు కల్పించడం జరిగినదని తెలియజేశారు. "అమ్మ ఒడి లాంటి బడి మన అంగన్వాడి" అంటూ అంగన్వాడీ కేంద్రాలలో లభించే సేవల గురించి కళాజాత బృందం చేత ఈ ఐదు గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల తల్లిదండ్రులు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు అంగన్వాడి యొక్క సేవలను ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఫర్ట్ సంస్థ సిబ్బంది, ఆయా గ్రామాల అంగన్వాడీ టీచర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అబాకస్ లో ప్రతిభ కనపరిచిన విజ్ఞాన్ స్కూల్ విద్యార్థులు



**టైమ్స్ ఆఫ్ వార్త – జాజిరెడ్డిగూడెం**

జనగాం లోని సాన్ మారియా హైస్కూల్లో ఆదివారం నాడు జరిగినటువంటి జోనల్ లెవెల్ అబాకస్ కాంపిటీషన్ లో జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లి స్థానిక విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచారు. ఈ పోటీలలో సీనియర్ లెవెల్ లో నోముల మధుశ్రీ మొదటి ప్రైజ్ మరియు జూనియర్ లెవెల్ 1 లో జెర్రిపోతుల మేఘన కు రెండవ ప్రైజ్ రావడం చాలా హర్షించదగిన విషయం అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ పోటీలో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజర్ పులిజాల వేణు గోపాల్ రావ్ హెడ్మాస్టర్ అనంతోజు వీరాచారి సాన్ మరియా కరస్పాండెంట్ అబాకస్ మేనేజర్ ప్రమోద్ కుమార్, ప్రశాంత్ ఉపాధ్యాయ బృందం కార్యదర్శి మొగుళ్ళ మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత లక్ష్యం, పట్టుదల ఉంటే దేనినైనా సాధించుకోవచ్చు

### గిరిజన సమాజానికి పద్మశ్రీ సోమ్లాల్ నాయక్ ఆదర్శం...

### యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంత్ కే జెండగే, డీసీపీ రాజేష్ చంద్ర

**టైమ్స్ ఆఫ్ వార్త – యాదాద్రి**

భగవద్గీతను బంజారా భాషలో అనువాదం చేసిన పద్మశ్రీ అవార్డు గ్రహీత కెతావత్ సోమ్లాల్ నాయక్ గిరిజన సమాజానికి ఆదర్శ వంతుడైన నాయకుడని యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంత్ కే జెండగే, యాదాద్రి భువనగిరి జిల్లా డీసీపీ రాజేష్ చంద్ర కొనియాడారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం ఆకుతోటబావితండ గ్రామ బంజారా యువత అధ్వర్యంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత సోమ్లా నాయక్‌ను పూలమాలలతో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ హనుమంత్ కే జెండగే, రాచకొండ భువనగిరి డీసీపీ రాజేష్ చంద్ర లు పాల్గొన్నారు. యాదాద్రి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన గ్రామ పంచాయతీల్లో పుట్టి 700 శ్లోకాలు రాసి, భగవద్గీతను బంజారా భాషలోకి అనువాదం చేసి టిటిడి కీ బహుకరించిన కెతావత్ సోమ్లా కు పద్మశ్రీ అవార్డు రావడం బంజారా సమాజానికే గర్వకారణమని కొనియాడారు.

సోమ్లా నాయక్‌కు పద్మశ్రీ అవార్డును ప్రభుత్వం ప్రకటించడం రాష్ట్రం లోని గిరిజన లంబాడీ ప్రజలకు దక్కిన గొప్ప గౌరవమని అన్నారు. సోమ్లా నాయక్ తన విద్యార్థి దశ నుండే బంజారా భాషలో శ్లోకాలు, పాటలు రాశేవారని తెలిపారు. తనకున్న మనో సంకల్పంతో అహర్నిశలు కృషి చేయడంతో ఆయనకు పద్మశ్రీ అవార్డు దక్కడం గొప్ప విశేషమని కొనియాడారు. నేటి యుగంలో వెనుకబడి ఉన్న బంజారా యువతీ యువకులు ఆయన బాటలో బాటలో నడిచి ఉన్నత శిఖరాలను అధిరోహిం చాలని కోరారు. ప్రస్తుతం దేశానికి యువత ఎంతో అవసర మని, నేటి యువత దేశ రక్షణ కోసం కృషి చేయాలని పిలుపు నిచ్చారు. రాచకొండ



డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ రాజేష్ చంద్ర మాట్లాడుతూ.. సామాన్య కుటుంబంలో జన్మించిన సోమ్లా నాయక్ కు పద్మశ్రీ అవార్డు దక్కడం చాలా గొప్ప విషయమన్నారు. అసలు ఇలాంటి అవార్డు బంజారా సమాజా నికి చెందిన వ్యక్తికి లభించడం ఆషామాషీ కాదని, తల్లకిందులు గా తపస్సు చేసిన ఇలాంటి అవార్డు లభించిందన్నారు. ఈరోజు సోంమ్లా నాయక్ గిరిజన కుటుంబంలో పుట్టి అంచెలంచెలుగా ఎదిగి నేడు పద్మశ్రీ అవార్డు సాధించడం యావత్ తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణమని ఆయన వివరించారు. ప్రతి ఒక్కరూ పట్టుదలతో కృషి చేస్తే అనుకున్నది సాధించడం కష్టతరం కాదని ప్రతి ఒక్కరు ఉత్తమ బాటలోనే నడిచి మంచి పేరును సంపాదించాలని ఆయన పిలుపునిచ్చారు. సోంమ్లా నాయక్ మాట్లాడుతూ గిరిజన భాషలో భగవద్గీత సాహిత్యం 700 శ్లోకాలు రాయడంతో నాకు ఈ అవార్డు లభించిందని అన్నారు. తమ ముత్తాత నుంచి మా తాతకు.. మా తాత నుంచి నా తండ్రి.. ఇలా తరతరాలుగా అందరూ వ్యవసాయం చేసుకుంటూ ఊరికి దూరంగా నివసించే వారమని ఆయన మధుర స్మృతులను గుర్తు చేశారు. గిరిజన భాషలో భగవద్గీత సాహిత్యం రాయడంతో ప్రభుత్వం గుర్తించి పద్మశ్రీ పురస్కారాన్ని ఇవ్వడం ఆనందంగా ఉందని ఆయన తెలిపారు.. ఈ కార్యక్రమంలో కళాశ్రీ మెగావత్ బిక్షు నాయక్, రాష్ట్ర గిరిజన సంఘం నాయకులతో పాటు, లంబాడీ నాయకులు టీకం నాయక్, యువజన సంఘం అధ్యక్షుడు కెతావత్ తిరుపతి నాయక్, తేజావత్ కుమార్, తేజావత్ క్రిష్ణ, తేజావత్ ప్రవీణ్, కె. రాజ్ కుమార్, కెతావత్ ప్రవీణ్, శ్రీనివాస్, సంజీవ, శ్రీను, మహేష్, క్రిష్ణ, నితిన్, కుమార్, రాజు, ఉమ్లా, పాండు, ప్రతాప్ సింగ్, తదితరులు పాల్గొని పద్మశ్రీ అవార్డు గ్రహీతను పూలమాలలతో శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు.

## 'పీఎం విశ్వకర్మ యోజన'ను సద్వినియోగం చేసుకోండి.!

### బిజెపి మహిళ మోర్చా రాష్ట్ర కార్యదర్శి/ దోర్నకల్ మాజీ జెడ్పిటిసి - దేవిక

**టైమ్స్ ఆఫ్ వార్త – మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి విశ్వకర్మయోజన పథకాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని బిజెపి మహిళ మోర్చా రాష్ట్ర కార్యదర్శి / దోర్నకల్ మాజీ జెడ్పిటిసి – దేవిక ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వకర్మ, దోబీ, నాయిబ్రా హ్మణ, కుమ్మరి, శిల్పులు, స్వర్ణకారులు, వడ్డెర, మేర, మేదరి, ఉప్పరి తదితర చేతివృత్తులవారు, కళాకారులకు పరికరాల కోసం సహకారం అందిస్తారని తెలిపారు. అర్హులకు సర్టిఫికెట్, ఐడీకార్డు తోపాటు పారిశ్రామిక పనిముట్ల (ట్రైనింగ్ టూల్ కిట్) కొనుగో లుకు రూ..15 వేల ఆర్థికసాయం చేస్తారని పేర్కొన్నారు. 5 శాతం వడ్డీకే రూ.3 లక్షల ఎంటర్ప్రైజెస్ డెవలప్మెంట్ లోన్ రెండు విడ తలుగా అందించనున్నట్లు తెలిపారు. కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా ఆధార్, రేషన్ కార్డు, పాన్ కార్డు, మొబైల్ నంబర్, బ్యాంకు వివరాలు సమర్పించి, దరఖాస్తు చేసుకోవాలని, 18 ఏళ్లు నిండిన యువత అర్హులని పేర్కొన్నారు.

## నేరాల నియంత్రణకై కార్డెన్ సెర్చ్




**టైమ్స్ ఆఫ్ వార్త – మందమర్రి:**

ప్రజల శాంతి భద్రతల రక్షణకు, నేరాల నియంత్రణకే కార్డెన్ అండ్ సెర్చ్ చెప్పడం జరిగిందని మందమర్రి సిఐ జి మహేందర్ రెడ్డి తెలిపారు. శనివారం సాయంత్రం పట్టణంలోని ఒర్రెగడ్డ ప్రాంతంలో మందమర్రి సీఐ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సర్కిల్ పరిధిలోని ఎస్ఐ లు సిబ్బంది కార్డెన్ అండ్ సెర్చ్ చేపట్టారు.ఈ సందర్భంగా సిఐ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, తనిఖీలలో ఎలాంటి పత్రాలు లేనటువంటి ద్విచక్ర వాహనాలు, రెండు ఆటో లను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. వాహనదారులందరూ అన్ని రకాల పత్రాలు కలిగి ఉండాలని ముఖ్యంగా ఇన్సూరెన్స్ కలిగి ఉండి, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మందమర్రి, రామకృష్ణాపూర్, కాసీపేట ఎస్ఐ లు పి చంద్రకుమార్, రాజశేఖర్, గంగారం, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మరకత శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన ప్రేమఖైదీ సినీ హీరో హరీష్ కుమార్

**టైమ్స్ ఆఫ్ వార్త – శంకర్‌పల్లి:**



శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11వ శతాబ్దానికి చెందిన చాళుక్య రాజులు వెయ్యి ఏళ్ల క్రితం స్థాపించిన మహిమగల బ్రహ్మ సూత్ర మరకత శివాలయంలో ఆదివారం ప్రేమఖైదీ సినీ హీరో హరీష్ కుమార్ ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఆలయ పూజారులు సాయిశివ, ప్రమోద్ హీరోకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా హీరో మాట్లాడుతూ స్వామివారిని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. హైదరాబాదులోనే పుట్టి పెరిగానని హీరో పేర్కొన్నారు.

బాలీవుడ్ నటులు అమితాబచ్చన్, గోవిందా, నానాపటేకర్, రేఖ తదితర హీరో, హీరోయిన్లను నా వంతుగా మరకత శివాలయ విశిష్టతను తెలియజేసి, స్వామివారిని దర్శించుకోవాలని చెబుతానని తెలిపారు. ఆల్ ఇండియా ఆలయ చైర్మన్ దయాకర్, ఆలయ చైర్మన్ సదానందం గౌడ్ హీరోకు స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. కార్యక్రమంలో ఆలయ వైస్ చైర్మన్ హనుమంతు, లీలావతి, హేమ, కృష్ణ, నసిరుద్దీన్, రాజేష్ గౌడ్ పాల్గొన్నారు.

## జనాభా దామాషా ప్రకారం బడ్జెట్ కేటాయించాలి

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కెంపుల నాగరాజు

**టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ**



జనాభా దామాషా ప్రకారం బడ్జెట్ కేటాయించాలని జాతీయ బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు కెంపుల నాగరాజు అన్నారు. కుల వృత్తులే బీసీల జీవనాధారమని, ఉపాధి కల్పనకు, ఆర్థిక, సామాజిక పరిస్థితుల మెరుగుదలకు కులవృత్తులను ఆధునీరించాల్సిన అవశ్యకత ఉందన్నారు. లేదంటే బీసీలు వెనుకబాటుకు గురవడం ఖాయమని, ఈ పరిస్థితుల్లో 56 శాతం జనాభా కలిగిన బీసీలకు, కేటాయించిన రూ.8వేల కోట్ల బడ్జెట్ చాలా తక్కువ అన్నారు. జనాభా దామాషా ప్రకారం రూ.56వేల కోట్ల బడ్జెట్ కేటాయిస్తేనే, బీసీలకు న్యాయం జరుగుతుంది. బీసీ సబ్ ప్లాన్ అమలుతో లబ్ధి చేకూరుతుందన్నారు. కొత్త బీసీ కార్పొరేషన్ల ఏర్పాటు జరుగుతుందన్నారు. అప్పుడే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, సంక్షేమ పథకాల అమలు సవ్యంగా సాగుతుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ఈ దిశగా ఆలోచించి, బీసీలకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

## హనుమన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళలకు చీరల పంపిణీ



**టైమ్స్ ఆఫ్ వార్త – దేవరుప్పుల**

హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్వి రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి హనుమాన్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ పండుగ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గం ఆడపడుచులకు చీరలను అందజేస్తున్నారు అందులో భాగంగానే నేడు దేవరుప్పుల మండలం నిర్మల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్ గ్రామ పార్టీ అధ్యక్షుడు చింతల రవీందర్ రెడ్డి తో కలిసి మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడర సమ్మక్క సారలమ్మ పండుగ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మహిళలందరికీ చీరలు కానుకలు ఇస్తున్నారని దేవరుప్పుల మండలంలోని 32 గ్రామాలకు చీరలను అందజేయడం జరుగుతుందని ప్రతి గ్రామానికి తండకి కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించిన మహిళలందరికీ కూడా ఇవ్వాలని ఝాన్సీ రాజేందర్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

## నల్లగొండ జిల్లాను ఆగం పట్టించిందే కెసిఆర్

**నల్లగొండ** : నల్గొండ జిల్లాకు కెసిఆర్ చేసింది ఏమీ లేదని, జిల్లాను ఆగం పట్టించిందే ఆయన అని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం నల్లగొండలోని తన క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈనెల 13న నల్లగొండ జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న బహిరంగ సభకు మాజీ ముఖ్యమంత్రి, ఆ పార్టీ అధినేత కెసిఆర్ ముక్కు నేలకు రాసి రావాలని సంచలన వ్యాఖ్యలు చేశారు. సభలో నల్లగొండ ప్రజలకు ఆయన క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎస్ఎల్‌బిసిని కుర్చీ వేసుకొని పూర్తి చేస్తానన్న కెసిఆర్ మాట తప్పారని దుయ్యబట్టారు. కెసిఆర్ మాట తప్పడంపై నల్లగొండలో బిఆర్ఎస్ సభ రోజు వినూత్న రీతిలో నిరసన చేయనున్నట్లు వెల్లడించారు. కెసిఆర్ కోసం కుర్చీ, పింక్ టవల్, ఎల్ ఈడి స్క్రీన్‌ను పోలీసుల పర్మిషన్ తో పెట్టుకోవాలని సూచించారు. తాము అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ ప్రజా యోగ్యమైన బడ్జెట్ అన్నారు. కృష్ణా నీటి పంపకాల విషయంలో కెఆర్ఎంబి ఫైళ్లపై సంతకం పెట్టిందే కెసిఆర్, హరీష్ రావు అని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు ఎవరికీ లేదన్నారు.

TIMES OF VARTHA (12-02-24)_times of varha main (13-2).qxd 2/12/2024 5:58 AM Page 7



# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**చిగురించిన చిన్ననాటి స్నేహం**

**ఆత్మీయంగా ఆనందాలను పంచుకున్న బాల్యమిత్రులు**

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:




ఐనవోలు మండలం పంతిని గ్రామంలో 20 సంవత్సరాల క్రితం వారంతా ఒకే పాఠశాలలో చదువుకున్నారు. తర్వాత వివిధ రంగాలలో స్థిరపడ్డారు. తిరిగి ఆదివారం రోజు అదే పాఠశాలలో కలుసుకొని చిన్ననాటి మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. దీంతో పంతిని జెడ్పిఎస్ఎస్ పాఠశాల ఆవరణంలో సందడి వాతావరణం నెలకొంది. ఈ పాఠశాలలో 2004-2005 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థిని, విద్యార్థులు వారి ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని బాగోగులు తెలుసుకొని ఆనందాలను వ్యక్తం చేశారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పించిన గురువులకు సన్మానం నిర్వహించి, వారి ఆశీర్వాదం తీసుకొని కృతజ్ఞతలు తెలియజేశారు. స్నేహితులతో నూతన ఫోటోలు దిగి, కొత్త జ్ఞాపకాలను పదిలం చేసుకొని ఎవరేవరు ఏ స్థాయిలలో ఉన్నారో, ఏఏ వృత్తులు నిర్వర్తిస్తున్నారో తెలుసుకొని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుదర్శన్ రెడ్డి, సంపత్ రావు, సదానందం, విటోబ, రవి కిరణ్, వైకుంటరావులు ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ 20 సంవత్సరాల తరువాత మమ్మల్ని గుర్తుంచుకొని ఈ కార్యక్రమానికి ఆహ్వానించడం చాలా సంతోషంగా ఉందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. అందరూ తమతమ వృత్తిలో అభివృద్ధి సాధించి, ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు.

# అక్రమ ఇసుక తవ్వకాలు రవాణాపై పోలీసుల దాడులు

**1 జేసీబీ, 6 ట్రాక్టర్లను సీజ్ చేసిన వర్ధన్నపేట పోలీసులు**

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:



అక్రమంగా ఇసుక తవ్వకాలను జరుపుతున్న జెసిబి, 6ఇసుక ట్రాక్టర్లను వర్ధన్నపేట ఎస్సై ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు ఆదివారం సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం లేబర్తి గ్రామ శివారులో జెసిబి సహాయంతో అక్రమంగా ఇసుక తవ్వుతూ, ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలిస్తున్నారని ఒక నమ్మదగిన సమాచారం రాగా, వెంటనే అక్కడికి వెళ్లి, అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఒక జెసిబి, ఆరు ట్రాక్టర్లను సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ విధంగా మరల ఎవరైనా అక్రమంగా ఇసుక తవ్వినా, తరలించినా, తరలించుటకు ప్రయత్నించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతిపక్షంపై దూకుడే



(మొదటి పేజీ తరువాయి)..

ప్రాజెక్టులను బోర్డుకు అప్పగించే విషయంలో నెలకొన్న వివాదంపైనా ప్రజాప్రతినిధులకు స్పష్టత ఇచ్చారు. గడచిన పదేండ్లలో కేసీఆర్ ప్రభుత్వమే కృష్ణా ప్రాజెక్టులను బోర్డుకు అప్పగిస్తామని కేంద్ర సమావేశాల్లో సంతకాలు చేసి రావడం, రాష్ట్రంలో అందుకు భిన్నంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదచల్లే ప్రయత్నం చేయడం వంటి పలు అంశాలపై సుదీర్ఘ చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు ఎవరెవరు ఏఏ అంశాలు మాట్లాడాలో కూడా వారికి దిశానిర్దేశం చేశారు. అలాగే 13వ తేదీ కాళేశ్వరం ప్రాజెక్ట్‌లోని మేడిగడ్డ బ్యారేజ్‌ను సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యేలు సందర్శించనున్నారు. దీనిపై రేపు సాయంత్రం నిర్ణయం తీసుకోవాలని భావించినట్లు సమాచారం. ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిపక్షనేత కే చంద్రశేఖరరావు సహా బీఆర్ఎస్, బీజేపీ,ఎంఐఎం ఎమ్మెల్యేలను కూడా మేడిగడ్డకు రావాలని ఆహ్వానించిన విషయం తెలిసిందే.

# యాదాద్రి పైకి ఆటోలు...





(మొదటి పేజీ తరువాయి)..

వారికి సూచనలు జారీ చేశారు. ప్ర ప్రథమంగా ప్రభుత్వ విప్ బిల్ ఐలయ్య ఆటోలో ప్రయాణం చేసి కొండపైకి వెళ్లారు. రెండు సంవత్సరాల తర్వాత ఆటోలు కొండపైకి ప్రయాణించేందుకు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అనుమతించడంతో ఆటో కార్మికులందరూ హర్షం వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, యాదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని పునర్నిర్మాణం పేరుతో గత ప్రభుత్వం కేటాయించారు దుర్వినియోగం అయ్యాయని, అందుకు సూత్రధారులు వైటీడీఏ అధికారులని ఆయన ఆరోపించారు. వై టి డి ఏ అధికారులు, పదవి విరమణ పై వెళ్లిన ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్( ఇఓ) కను సన్నలలో అవినీతి జరిగిందని బీర్లా ఐలయ్య నిశితంగా విమర్శించారు. సనాతనంగా ఈ ప్రాంత ప్రజల ఇలవేల్పు దేవాలయం శ్రీ లక్ష్మీనరసింహస్వామి పవిత్ర ఆలయం అని గుర్తు చేశారు. ఈ దేవాలయ అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వం పిలిచే టెండర్లలో ఆర్ అండ్ బి శాఖలో ఇంజినీరింగ్ ఇన్ చీఫ్ గా పనిచేస్తున్న గణపతి రెడ్డి తన సొంత మనుషులకు టెండర్లు ఇప్పించి నిధులు దోచుకున్నారని ఆయన ఆరోపించారు. ఈ ఎన్ సితోపాటు అతనికి సహకరించిన అధికారు లందరిపై జ్యుడిషియల్ విచారణ ఏసి విచారణ జరిపించాలని రాష్ట్ర అసెంబ్లీలో వివరించానని, అంతేగాక రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కూడా కోరానని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వివరించారు. అంతేగాక గణపతి రెడ్డిని ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ చీఫ్ పదవి నుండి తొలగించాలని ఆ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో కోరానని తెలిపారు. వై టి డి ఏ పరిధిలో చేపట్టే అభివృద్ధి పనులన్నీ పారదర్శకంగా, ఎండోమెంట్ రూల్స్ అనుగుణంగా, ఈ ప్రొక్యూర్ మెంట్ టెండర్లను పిలిచి అభివృద్ధి పనులు చేపట్టకపోతే ఏ ఒక్కఅధికారిని వదిలేది లేదని ఆయన హెచ్చరించారు. నాకు ప్రభుత్వం ఇచ్చే నెల జీతానికి సైతం ప్రజల సంక్షేమం కోసం అంకితం చేశానని, వై టి డి ఏ పరిధిలో చేపట్టే ఆలయ నిర్మాణ పనులలో చోటుచేసుకునే అవినీతిని సహించేది లేదని బీర్ల ఐలయ్య హెచ్చరించారు. లక్ష్మీనరసింహస్వామి పూర్వ దేవాలయం స్థానంలో నిర్మించబోయే ఆలయ పునర్ నిర్మాణ పనులు చేపట్టే ముందు ప్రభుత్వం యాదగిరిగుట్ట ప్రజలను ఆదుకుంటామని హామీ ఇచ్చి వారి కుటుంబాలను చిందరవందర చేసిందని ఆయన ఆరోపించారు. యాదిరిగుట్టను అభివృద్ధి పరిచే సమయంలో కెసిఆర్ ప్రభుత్వ జారీ చేసిన హామీల జీ ఓలు కేవలం కాగితాలకే పరిమితమయ్యా యని ఆయన విమర్శించారు. యాదిరిగుట్ట ప్రజల సంక్షేమమే తన అభిమతమని అన్నారు, గుడి నిర్మాణ సమయంలో సర్వస్వం కోల్పోయిన స్థానికులకు కల్పించే ఉద్యోగ,అవకాశాలలో కానీ, వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు ఇచ్చిన ఏ ఒక్క హామీని టిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేయలేదని దుయ్యబట్టారు. దేవాలయ స్థాపన నుండి కలిగిన గుండాన్ని తీసివేసి నేటికీ పునర్నిర్మాణం చేయలేదని ఆరోపించారు. అంతేగాక ఉన్న కళ్యాణ కట్టను తీసివేసినారని, సుదూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు మొక్కులు తీర్చుకునేందుకు గతం లో కలిగివున్న సత్యనారాయణ వ్రత హాళ్లు కూల్చివేసి నేటికీ నిర్మించ లేదని ఎమ్మెల్యే ఆరోపించారు. తల నీలాలు సైతం దేవుడి గుట్ట కిందికి దిగి భక్తులు సమర్పించు కోవడంతో భక్తుల మనోభావాలు దెబ్బతినే అవకాశం ఉందని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆవేదన వ్యక్తపరిచారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దేవాలయ పునర్ నిర్మాణంలో తానే మోనార్క్ నని, దశాబ్దాల కాలంగా ఆచరించ బడుతున్న ఆలయ సాంప్రదాయాలకు విరుద్ధంగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసమని ఎమ్మెల్యే. వై టి డి ఏ అధికారులు భక్తుల మనోభావాలను దెబ్బతీయకుండా, వారికి కావాల్సిన సకల సౌకర్యాల కల్పన కోసం సత్వర చర్యలు చేపట్టాలని, లేనియెడల వారిపై క్రమశిక్షణ చర్యలు చేపట్టడం జరుగుతుందని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హెచ్చరించారు. వచ్చేది ఎండాకాలన్ని దృష్టిలో ఉంచుకొని, సీనియర్ సిటిజన్లు, అంగ అంగవైకల్యం కలిగి ఉన్న భక్తుల సౌకర్యార్థం అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులతో కోరారు. ఈ బృహత్తర కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు కే జండగే, రాచకొండ భువనగిరి డిసిపి రాజేష్ చంద్ర, ఆలయ శాశ్వత ధర్మకర్త నర్సింహమూర్తి, ఆలయ ఈవో, అధికారులతో పాటు, యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంజీవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యాదగిరిగుట్ట మండల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఆటోలో కూర్చొని కొండ పైకి ప్రయాణించిన ఏకైక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అని ప్రజలు కొనియాడారు

# కాంగ్రెస్, బిఆర్ఎస్ జలయుద్ధం

**బిఆర్ఎస్ ఛలో నల్గొండ కాంగ్రెస్ సర్కార్ మేడిగడ్డ టూర్**

**అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా ప్రాజెక్టుల వ్యవహారం**

**కృష్ణా ప్రాజెక్టులను కెఆర్ఎంబికి అప్పగించడం వల్ల తెలంగాణ రైతాంగ ప్రయోజనాలకు వాటిల్లే నష్టాన్ని నల్గొండ సభలో ప్రజలకు వివరించనున్న బిఆర్ఎస్**

**బిఆర్ఎస్ పాలనలో ప్రాజెక్టుల నిర్మాణాల పేరుతో జరిగిన అవకతవకలను మేడిగడ్డ బ్యారేజీ వేదికగా ప్రజలకు వివరించేందుకు సర్కార్**






టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో ఈ నెల 13వ తేదీన అధికార, ప్రతిపక్ష పార్టీలు పోటాపోటీ కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధమయ్యాయి. కాంగ్రెస్ ప్రభుత్వం కృష్ణా ప్రాజెక్టులను కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు(కెఆర్ఎంబి)కి అప్పగించడాన్ని నిరసిస్తూ కేంద్రం నుంచి తెలంగాణ సాగునీటి హక్కులను కాపాడునేందుకు ఈనెల 13న నల్గొండలో బిఆర్ఎస్ పార్టీ భారీ బహిరంగ సభను నిర్వహిస్తుండగా, ఆ సభకు కౌంటర్‌గా ప్రభుత్వం అన్ని పార్టీల ఎంఎల్ఎలను మేడిగడ్డ సందర్శనకు తీసుకెళ్లనుంది. ఎంఎల్ఎలను మేడిగడ్డ బ్యారేజ్ దగ్గరకి తీసుకెళ్లి, ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవకతవకలను నిపుణుల ద్వారా వివరించేందుకు సర్కార్ సిద్ధమైంది. మేడిగడ్డ పర్యటనకు సిఎం రేవంత్ రెడ్డిసహా మంత్రులు కూడా హాజరు కానున్నారు. ఛలో నల్గొండ సభను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బిఆర్ఎస్ తాము అధికారంలో ఉన్నప్పుడు ప్రాజెక్టుల అప్పగింతను వ్యతిరేకించామని, కాని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే కృష్ణ నదిపై నిర్మించిన ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించిందని బిఆర్ఎస్ ఆరోపిస్తున్నది. అయితే తాము ప్రాజెక్టులను అప్పగించలేదని, అప్పగించబోమని కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. అయినా, కెఆర్ఎంబి అంశంపై ఆందోళనకు సిద్ధమైన బిఆర్ఎస్ ఈనెల 13న నల్లగొండ పట్టణంలో బహిరంగ సభ నిర్వహిస్తున్నది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రతిపక్ష పార్టీ హోదాలో బిఆర్ఎస్ పార్టీ నిర్వహించనున్న తొలి సభ నల్గొండ బహిరంగ సభ. అసెంబ్లీ ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ అధ్యక్షతన జరుగుతున్న మొదటి సమావేశం కావడంతో ఆ సభకు బిఆర్ఎస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. నల్గొండ సభకు సుమారు 2 లక్షల మంది జన సమీకరణ చేయడానికి పార్టీ నాయకులు ఏర్పాట్లు చేస్తున్నారు. నల్గొండ భారీ బహిరంగ సభతో ఉద్యమం ఉద్ధృతం చేద్దామని గులాబీ బాస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ప్రత్యేక రాష్ట్రం కోసం గతంలో నిర్వహించిన సభలను తలపించేలా నల్లగొండలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయంతం చేసేందుకు మాజీ మంత్రులు, పార్టీ సీనియర్ నాయకులు, ఎంఎల్ఎలు, మాజీ ఎంఎల్ఎలు, ముఖ్య నాయకులు సన్నద్ధమవుతున్నారు.లోక్‌సభ ఎన్నికలకు త్వరలో నోటిఫికేషన్ వెలువడనున్న నేపథ్యంలో నల్గొండలో నిర్వహించనున్న బహిరంగ సభను బిఆర్ఎస్ అధిష్టానం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ సభ ద్వారా నల్లగొండ వేదికగా బిఆర్ఎస్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి తెర లేపనున్నది.

## మేడిగడ్డ కుంగుబాటును ఎంఎల్ఎలకు వివరించనున్న ప్రభుత్వం

అన్ని పార్టీల ఎమ్మెల్యేలను ఈనెల 13న మేడిగడ్డ బ్యారేజీకి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఈ పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు పాల్గొననున్నారు. బిఆర్ఎస్ హయాంలో నిర్మించిన బ్యారేజీ కుంగుబాటును ఇంజినీరింగ్ నిపుణుల ద్వారా ఎంఎల్ఎలకు ప్రత్యక్షంగా వివరించనున్నారు. కుంగిన చోట కొత్తగా నిర్మించేందుకు సుమారు రూ. వెయ్యి కోట్లు ఖర్చు అవుతుందని అధికారులు లెక్కలు వేశారు. కెసిఆర్ పాలనలో ప్రాజెక్టుల నిర్మాణాల పేరుతో జరిగిన అవకతవకలను మేడిగడ్డ బ్యారేజీ వేదికగా ప్రజలకు వివరించేందుకు సిఎం రేవంత్ సిద్ధమయ్యారు. మేడిగడ్డ సమస్యను సీరియస్‌గా తీసుకోవాలని సీఎం రేవంత్ రెడి తమ పార్టీ నేతలను ఆదేశించినట్లు తెలిసింది. మేడిగడ్డ బ్యారేజీ కుంగిబాటుపై విజిలెన్స్ విచారణలో ప్రాథమికంగా చర్యలు తీసుకున్నామని, జ్యుడిషియల్ విచారణలో అసలు విషయాలు తెలుస్తాయని, జ్యుడీషియల్ విచారణ తర్వాతనే ఈ విషయంపై ముందుకెళతామని సిఎం రేవంత్ రెడ్డి చెప్పిన విషయం తెలిసిందే.మేడిగడ్డ ప్రాజెక్టును చూసేందుకు వెళ్దామని ఎంఎల్ఎలందరినీ ఆహ్వానించానని, తమ ఎంఎల్ఎలనే కాదు, ప్రతిపక్షాలనూ మేడిగడ్డకు తీసుకెళతామని సిఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ నెల 13వ తేదీన బిఆర్ఎస్ వాళ్లకు సభ ఉంటే వేరే తేదీ చెప్పినా తాము ఆలోచిస్తామని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఒకరోజు ముందు లేదా వెనుక వెళదామని చెప్పినా, అందుకు తాము సిద్ధం అని ప్రకటించారు. కాళేశ్వరం అద్భుతమైన ప్రాజెక్ట్ అని, ఆ ప్రాజెక్ట్ కట్టిందే తాము అయినప్పుడు చూడాల్సింది తాము కాదు, కాంగ్రెస్ పార్టీనే అని కెటిఆర్ పేర్కొన్నారు. కాళేశ్వరం ద్వారా వచ్చిన నీటితో పండించిన పంటల సహాయంతోనే ఇప్పుడు తెలంగాణ దేశానికి ధాన్యాదారంగా నిలుస్తున్నదని, దేశానికి అన్నపూర్ణగా మారిందని వ్యాఖ్యానించారు. కాబట్టి కాలేశ్వరం ప్రాజెక్టు విజయం గురించి తమకు చెప్పాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రాజెక్టులో ఏమైనా చిన్న చిన్న ఇబ్బందులు ఉంటే ప్రభుత్వం సరిచేయాలని, అందుకు ప్రభుత్వానికి పూర్తి అధికార యంత్రాంగం ఉందని చెప్పారు. మేడిగడ్డ వద్ద జరిగిన ఇబ్బందిని పట్టుకొని మెత్తం కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తిగా విఫలమైందనే కుటిల ప్రయత్నం చేస్తే అది సూర్యుడి మీద ఉమ్మేసినట్లే అని విమర్శించారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066